JEE ADVANCED 2024

4,187+

శ్రీచైతన్య సాధించిన ర్యాంకులు

www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI

ఆలిండియా ఓపెన్ కేటగిరిలో
JEE ADVANCED 2024
టాప్ 500 లోపు **122** ర్యాంకులు
టాప్ 1000 లోపు **203** ర్యాంకులు

సోమవారం | 10-6-2024 | పేజీలు: 10 + 8 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 21 సంచిక (Issue) : 161 | శ్రీ క్రోధి నామ సంవత్సరం, ఉత్తరాయణం, గ్రీష్మరుతువు, జ్యేష్ఠమాసం, శుక్లపక్షం; తిథి: చవితి సా. 4.15 తదుపరి పంచమి; నక్షత్రం: పుష్యమి రా. 9.40 తదుపరి ఆశ్లేష; వర్జ్యం: శే. ఉ. 6.28; దుర్ముహూర్తం: మ. 12.40-1.32, మ. 3.16-4.09; అమృతఘడియలు: మ. 2.54-4.36; రాహుకాలం: ఉ. 7.30-9.00; సూర్యోదయం: 5.44; సూర్యాస్తమయం: 6.45 | శ్రీకాకుళం

Srikakulam | Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru

JEE ADVANCED 2024 ఫలితాలు

Infinity Learn



ALL INDIA **1** RANK

RAGHAV SHARMA
H.T. NO: 242053073* (IW)

శ్రీచైతన్య విద్యార్థులమైన మేము...

పటిష్ఠమైన ప్రోగ్రాములతో... IITలో సాధించిన ఈ బెస్ట్ ర్యాంకులతో మా తల్లిదండ్రులు గర్వపడేలా ఉన్నతస్థాయిలో ఉంటామని ప్రమాణం చేస్తున్నాం

ఓపెన్ కేటగిరిలో ఆలిండియా టాప్ 10 లోపు 5 ర్యాంకులు

ALL INDIA OPEN CATEGORY RANK 4 — 337 MARKS / 360

RHYTHM KEDIA
H.T. No: 247025176*

పరీక్షా విధానంపై పట్టు వచ్చింది

నేను IIT-JEE లో ఓపెన్ కేటగిరీలో ఆలిండియా 4వ ర్యాంక్ సాధించడానికి శ్రీచైతన్య పటిష్టమైన ప్రోగ్రాములు, నిర్దిష్టమైన ప్రణాళిక నాకు ఎంతగానో ఉపయోగపడ్డాయి. వీకెండ్ టెస్టులు, యూనిట్ టెస్టులు, గ్రాండ్ టెస్టుల ద్వారా చాలా ప్రశ్నల అధ్యయనం చేయడమే కాకుండా అధ్యాపకుల ప్రోత్సాహమే నన్ను విజేతగా నిలిపాయి. శ్రీచైతన్య యాజమాన్యానికి నా కృతజ్ఞతలు.

ALL INDIA OPEN CATEGORY RANK 6 — 334 MARKS / 360

PUTTI KUSHAL KUMAR
H.T. No: 246150349

రివిజన్ ప్రోగ్రామ్‌తో నేను ఎంతో నేర్చుకున్నాను

నేను IIT -JEE లో ఓపెన్ కేటగిరీలో ఆలిండియా 6వ ర్యాంక్ సాధించి, నా తల్లిదండ్రుల కలలను సాకారం చేశాను. IIT లక్ష్యంగా రూపొందించిన ప్రోగ్రామ్స్ వల్లనే నేను నా IIT లక్ష్యాన్ని ఈజీగా సాధించాను. IPL Super 60 ప్రోగ్రామ్ లోని 2 గంటల బోధన, 9 నెలల రివిజన్ ప్రోగ్రామ్ లోని పార్టు టెస్టులు, గ్రాండ్ టెస్టులు, వీక్లీ అసైన్మెంట్స్ ఎంతో ఉపయోగపడ్డాయి. శ్రీచైతన్య యాజమాన్యానికి నా కృతజ్ఞతలు.

P.Kushal kumar

ALL INDIA OPEN CATEGORY RANK 7 — 333 MARKS / 360

RAJDEEP MISHRA
H.T. No: 241016176*

ప్రశ్నాపత్రాల స్టాండర్డ్ నన్ను ఎప్పుడూ ఎలర్ట్ చేసింది

నాకు IIT-JEEలో ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 7వ ర్యాంక్ సాధించడానికి శ్రీచైతన్య ప్రోగ్రాములు, స్టడీమెటీరియల్స్, రెగ్యులర్ గ్రాండ్ టెస్టు, Indepth Micro Analysis వల్లనే ఈ విజయం సాధ్యమయింది. గత రెండు సంవత్సరాలుగా రెగ్యులర్ డౌట్ క్లియరింగ్ సెషన్లు, సబ్జెక్ట్ వారీగా, కాన్సెప్ట్ బలోపేతం చేసే సెషన్లు నాలో ఆత్మవిశ్వాసాన్ని పెంచాయి. శ్రీచైతన్య బోధనా సిబ్బందికి కృతజ్ఞతలు.

Rajdeep

ALL INDIA OPEN CATEGORY RANK 9 — 329 MARKS / 360

DHRUVIN HEMANT DOSHI
H.T. No: 241106162

నాకున్న ఒత్తిడిని తొలగించి, ఆత్మవిశ్వాసం పెంచారు

IIT -JEE లో ఓపెన్ కేటగిరిలో ఆలిండియా 9వ ర్యాంక్ సాధించడం చాలా ఆనందంగా ఉంది. శ్రీచైతన్య ఒత్తిడిలేని శిక్షణ, పటిష్ఠమైన ప్రోగ్రాములు, నిర్దిష్టమైన ప్రణాళిక, స్టడి మెటీరియల్ వల్లనే నేను ఐఐటి క్రాక్ చేశాను. కేర్, మోటివేషన్, హైజీనిక్ ఫుడ్ తో ఇంటిని మరిపించే హాస్టల్ ఎన్విరాన్మెంట్ కారణంగా మాకు చదువుపై ఫోకస్ పెరిగింది. నాకు ఎంతో సపోర్ట్ గా నిలిచిన శ్రీచైతన్య విద్యాసంస్థ మేలు ఎప్పటికి మరచిపోలేను.

Dhruvin

ALL INDIA OPEN CATEGORY RANK 10 — 329 MARKS / 360

A S S D B SIDHVIK SUHAS
H.T. No: 246119101

ఎగ్జామ్ ఎనాలసిస్ నా తప్పులను తెలిసేలా చేసింది

నేను IIT-JEE 2024 ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 10వ ర్యాంక్ సాధించగలిగానంటే ఇందుకు ప్రధాన కారణమైన శ్రీచైతన్య IPL, Super 60 ప్రోగ్రామ్స్, స్టడీ మెటీరియల్, పరీక్షా విధానము, ఎర్రర్ అనాలసిస్ తో పాటు అధ్యాపకులు వ్యక్తిగత శ్రద్ధతో సందేహాలు నివృత్తి చేయడం, మేనేజ్మెంట్ స్నేహ పూర్వక ప్రోత్సాహంతో నా ఆశయానికి వెన్నుదన్నుగా నిలిచిన శ్రీచైతన్యకి కృతజ్ఞతలు.

A. Suhas

ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 100లోపు 30 ర్యాంకులు

RANK	NAME	H.T. No
12	RAGHAV SHARMA	242053073*
14	VEDANT SAINI	247004173
16	BISMIT SAHOO	242072080*
28	SHEKHAR JHA	242031290*
31	ISHAAN GUPTA	242014288*
34	N SIDDHARTH REDDY	246053446
38	AKSHAR ZALA	241019087*
43	KESHAV SINGHAL	242027289*
55	SATIVADA JYOTHIRADITYA	246022079
57	AADITYA KUMAR	242067130*
68	MAYANK JAIN	247004363
71	P V S D SAI MOHITH	246008172
74	HIMANSHU THALOR	242050438*
77	MOHAMMAD EMAAD ARIF	242054030*
83	AMAAN KHAN	242026030*
85	BIBASWAN BISWAS	245058146*
88	FENIL MAYANK PATEL	241006043*
91	AMAR SINHA	242057008*
93	HARDIK AGGARWAL	247007101*
94	G N NIRMALKUMAR	241110162*
95	UJJWAL SINGH	242050207*
96	ANIKET KUMAR	243035068
97	M E VENKATA PARTHIV	246162250
99	TANAY CHETAN KAKLIYA	242057318*
100	T V S SAI NAGA BHUSHAN	246016038

ఆలిండియా ఓపెన్ క్యాటగిరి 100 లోపు **30** ర్యాంకులు

ఆలిండియా ఓపెన్ క్యాటగిరి 500 లోపు **122** ర్యాంకులు

ఆలిండియా ఓపెన్ క్యాటగిరి 1000 లోపు **203** ర్యాంకులు

ఆలిండియా ఆల్ క్యాటగిరి 100 లోపు **146** ర్యాంకులు

ఆలిండియా ఆల్ క్యాటగిరి 1000 లోపు **721** ర్యాంకులు



4,187+
JEE ADVANCED - 2024లో
శ్రీచైతన్య సాధించిన ర్యాంకులు

JEE MAIN | JEE ADVANCED
LONGTERM 2025
అడ్మిషన్లు జరుగుచున్నవి

శ్రీచైతన్య
విద్యాసంస్థలు

Ph: 040 66 06 06 06 | www.srichaitanya.net

SCAN QR CODE FOR WEBSITE

*T & C apply | Note: Any inadvertent error published in this advertisement could be brought to our notice | Note: The information is as per students feedback | *DLP / AITS

www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHI
సోమవారం | 10-6-2024
Srikakulam | Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru
శ్రీకాకుళం

ఏబీ రోడ్డు గుంతలో కూరుకుపోయిన ఇసుక లారీ



సరుబుజ్జిలి, జూన్ 9: సరుబుజ్జిలి పోలీస్‌స్టేషన్ సమీపాన ఏబీ రహదారిపై ఉన్న గుంతలో శనివారం రాత్రి విశాఖ వెళ్తున్న ఓ ఇసుకలోడు లారీ కూరుకుపోయింది. ఈ లారీని బయటకు తీయడానికి మూడు ఎక్స్‌కవేటర్లు వినియోగించినా ఫలితం లేకపోయింది. ఇదే సమయంలో పక్క నుంచి వెళ్తున్న మరో చిన్న వాహనం ఇక్కడ మరో గుంతలో కూరుకుపోయింది. దీంతో ఆదివారం ఉదయం ప్రధాన రహదారిపై సుమారు రెండు గంటలు రాకపోకలు నిలిచిపోయాయి. ఎస్‌ఐ నిహార్, పోలీసులు చేరుకుని ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నారు. శ్రీకాకుళం నుంచి హిర మండలం వైపు వచ్చే చిన్న వాహనాలను బీటీ రహదారి పక్కన ఉన్న మార్గం గుండా మళ్లించారు. ఒడిశా నుంచి విశాఖ వెళ్లే ఇసుక వాహనాలను సరుబుజ్జిలి జంక్షన్ నుంచి పాలకొండ రహదారిలో పంపించారు.

కేంద్ర కేబినెట్‌లోకి..

సిక్కోలు సింహం

- కేంద్రమంత్రిగా కింజరాపు రామ్మోహన్‌నాయుడు
- ఎర్రన్నాయుడు వారసుడిగా రాజకీయ రంగ ప్రవేశం
- వరుసగా మూడుసార్లు ఎంపీగా విజయకేతనం
- దశాబ్దకాలంలోనే కేంద్రమంత్రి హోదా
- పార్టీ శ్రేణులు, అభిమానుల్లో హర్షం

కింజరాపు రామ్మోహన్‌నాయుడు.. రాజకీయాల్లో యూత్ ఐకాన్. ఈ 36ఏళ్ల యువకుడు పార్లమెంట్‌లో జీరో అవర్‌లో కానీ, ప్రశ్నావళిలో కానీ ఏ అంశం గురించి మాట్లాడినా ఓ సంచలనమే. పార్లమెంట్‌లో రామ్మోహన్‌నాయుడు గళం విప్పారంటే.. అందరిచూపు ఆయన వైపే. జాతీయ, అంతర్జాతీయ అంశాలు, రాష్ట్రానికి చెందిన హక్కులు, ప్రభుత్వ వైఫల్యాలు.. ఇలా అన్నింటాపైనా పార్లమెంట్‌లో ప్రస్తావిస్తూ.. ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తూనే ఉన్నారు. తండ్రి వారసత్వాన్ని అందిపుచ్చుకుని రాజకీయాల్లోకి వచ్చిన ఆయన ఇప్పటివరకూ ఓటమి ఎరుగని నాయకుడిగా దూసుకుపోతున్నారు. జిల్లావాసులు పార్టీలకు అతీతంగా మూడుసార్లు ఎంపీగా ఆయన గెలిపించారు. హ్యాట్రిక్ సాధించిన రామ్మోహన్‌ను కేంద్ర ప్రభుత్వం కూడా ప్రత్యేకంగా గుర్తిస్తూ.. మంత్రి పదవి కట్టబెట్టడంతో పార్టీ శ్రేణులు, అభిమానుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.





(ఆంధ్రజ్యోతి-శ్రీకాకుళం/ టెక్కలి)

సిక్కోలు సింహంగా.. జిల్లావాసులు, అభిమానులు ముద్దుగా పిలుచుకునే ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడును కేంద్రమంత్రి పదవి వరించింది. ఆదివారం ఢిల్లీలో ప్రధానమంత్రి మోదీతో పాటు రామ్మోహన్ నాయుడు కూడా ప్రమాణ స్వీకారం చేశారు. ఎర్రన్న వారసత్వాన్ని అందుకుని.. రాజకీ యాల్లోకి వచ్చిన రామ్మోహన్ దశాబ్దకాలంలో కేంద్రమంత్రి హోదాకు ఎదగడంతో పార్టీ శ్రేణులు, అభిమానులు, జిల్లావాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

● టీడీపీ సీనియర్ నాయకుడు తండ్రి కింజరాపు ఎర్రన్నాయుడు 2012 నవంబరు 2న రణస్థలంలో రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. దీంతో ఎర్రన్న వారసుడిగా రామ్మోహన్ రాజకీయ ప్రయాణం మొదలైంది. 2013లో జిల్లా అంతటా సైకిల్‌యాత్ర చేపట్టి నిస్తేజంలో ఉన్న కార్యకర్తలను, నాయకులను ఉత్సాహవంతులను చేశారు. ప్రజాసమస్యలను నేరుగా తెలుసుకుని.. వారికి భరోసా కల్పించారు. 2014 ఎన్నికల్లో శ్రీకాకుళం పార్లమెంట్‌కు టీడీపీ అభ్యర్థిగా మొదటిసారి పోటీచేసి 1,27,692ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. పార్లమెంట్‌లో జిల్లా ప్రజలతోపాటు తెలుగు రాష్ట్రాల సమస్యలను ప్రస్తావిస్తూ.. అందరి దృష్టిని ప్రత్యేకంగా ఆకర్షించారు. 2019లో 6,653 ఓట్లు మెజార్టీ సాధించారు. శ్రీకాకుళం పార్లమెంట్ పరిధిలో ఏడు నియోజకవర్గాల్లో ఐదు చోట్ల టీడీపీ ఎమ్మెల్యేలు గెలిచారు. అయినప్పటికీ క్రాస్ ఓటింగ్ ద్వారా ఎంపీ రామ్మోహన్‌నాయుడు రెండోసారి గెలవడం చర్చనీయాంశమైంది. తాజాగా ఈసారి ఎన్నికల్లోనూ టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థిగా ఎన్నికల బరిలో దిగి.. 3,14,107 ఓట్ల మెజార్టీతో హ్యాట్రిక్ విజయం దక్కించుకున్నారు. టీడీపీ అధినేత చంద్రబాబుతోపాటు బాబాయి.. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ప్రోత్సాహంతో రాజకీయాల్లో తనదైన శైలిలో దూసుకుపోతున్నారు. పార్లమెంట్‌లో ఓ ఐకాన్‌గా గుర్తింపు పొందిన రామన్న.. ఈ పదేళ్ల రాజకీయ ప్రస్థానంలో ఏనాడూ వెనుదిరిగి చూడలేదు. పార్టీలకు అతీతంగా.. ప్రజాభిమానాన్ని సొంతం చేసుకుంటూ.. అన్నివర్గాలను ఆకట్టుకుంటూనే ఉన్నారు. ఎంపీగా హ్యాట్రిక్ విజయం సాధించడంతో.. చంద్రబాబు సూచన మేరకు రామ్మోహన్‌కు కేంద్ర కేబినెట్‌లో చోటు దక్కింది.



బాబాయ్ అచ్చెన్నాయుడుతో రామ్మోహన్ సైకిల్‌యాత్ర (ఫైల్)

● ముందుగా ప్రకటించినట్టుగానే..

గతేడాది పార్లమెంట్‌లో రామ్మోహన్‌నాయుడు మాట్లాడుతూ.. ప్రజల సమస్యలు ప్రస్తావించేందుకు కొన్ని నిమిషాలు సమయం కావాలని స్పీకర్‌ను కోరారు. చాలా తక్కువ సమయం ఇవ్వడంతో.. వచ్చేదఫా టీడీపీ నుంచి అధికమంది పార్లమెంట్ సభ్యులుగా బంపర్‌మెజార్టీతో వస్తారని.. అప్పుడు అడిగినంత సమయం ఇస్తారని స్పీకర్‌తో రామ్మోహన్ అన్నారు. అలా అన్నట్లుగానే ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ జనసేన బీజేపీ కూటమి ప్రభంజనం సృష్టించింది.



తండ్రి ఎర్రన్నతో రామ్మోహన్ (ఫైల్)

● అన్ని భాషలపై పట్టు..

రామ్మోహన్‌నాయుడు యూఎస్‌ఏలో పుర్డ్యూ యూనివర్శిటీలో బీ-టెక్ పూర్తిచేశారు. న్యూయార్క్‌లో ఐలాండ్ యూనివర్శిటీలో ఎంబీఏ చదివారు. తండ్రి మరణంతో అనూహ్యంగా రాజకీయాల్లోకి ప్రవేశించారు. తనకు లభించిన ఎంపీ పదవిని సద్వినియోగం చేసుకుని జిల్లా ప్రజలవాణిని.. రాష్ట్ర సమస్యలను పార్లమెంట్‌లో ప్రస్తావించి వీలైనంత వరకు పరిష్కారానికి కృషిచేశారు. అన్ని భాషలపై అనర్గళంగా పార్లమెంట్‌లో మాట్లాడుతూ దేశవ్యాప్తంగా గుర్తింపు పొందారు.

● జిల్లా నుంచి మూడో వ్యక్తి

జిల్లాకు సంబంధించి కేంద్ర మంత్రి పదవి పొందినవారిలో రామ్మోహన్‌నాయుడు మూడో వ్యక్తి. 1996లో నేషనల్ ఫ్రంట్ సర్కార్‌లో టీడీపీ భాగస్వామ్యం కావడంతో.. జిల్లాకు మొదటిసారిగా కింజరాపు ఎర్రన్నాయుడుకు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పదవి దక్కింది. అతర్వాత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కిల్లి కృపారాణికి కేంద్రమంత్రి పదవి లభించింది. తాజాగా ఎన్డీయే సర్కార్‌లో టీడీపీ భాగస్వామ్యం కావడంతో.. ఎర్రన్న కుమారుడు రామ్మోహన్ నాయుడుకు కేంద్రమంత్రి వర్గంలో చోటు దక్కింది. ఇదిలా ఉండగా.. ఎన్డీయే.. టీడీపీ భాగస్వామ్యంతో ఉత్తరాంధ్రకు అత్యంత ప్రాధాన్యం లభిస్తూనే ఉంది. గతంలో ఎర్రన్నకు కేంద్ర మంత్రి పదవి లభించింది. తర్వాత 2014లో విజయనగరం నుంచి అశోక్‌గజపతిరాజుకు కేంద్రమంత్రిగా అవకాశం దక్కింది. తాజాగా రామ్మోహన్‌నాయుడు కూడా కేంద్ర మంత్రి హోదా దక్కడంతో సిక్కోలుతోపాటు ఉత్తరాంధ్ర మరింత అభివృద్ధి చెందనుందని పలువురు భావిస్తున్నారు. ఆ దిశగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ఈ పదవి నా ఒక్కరిది కాదు.. రాష్ట్ర ప్రజలది

కేంద్రమంత్రిగా అవకాశం లభించడం అదృష్టంగా భావిస్తున్నాను. ఈ ఆనందానికి కారణం నా తండ్రి స్వర్గీయ ఎర్రన్నాయుడు ఆశీర్వాదమే. నాన్న చనిపోయిన తరువాత నన్ను అక్కున చేర్చుకొని వెన్ను తట్టిన అధినాయకుడు చంద్రబాబునాయుడు, లోకేష్ అన్న, పవన్ కల్యాణ్, ప్రధాని మోదీ, బాబాయి అచ్చెన్నాయుడు ప్రోత్సాహం మరువలేనిది. నా తల్లి, నా భార్య త్యాగాలు మూడుసార్లు నన్ను గెలిపించేందుకు కారణమయ్యాయి. నన్ను ఆదరించిన జిల్లా ప్రజలం దరికీ శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నా. చంద్రబాబు, మోదీ నేతృత్వంలో పనిచేయడం నా అదృష్టం. ఈ పదవి నా ఒక్కరిది కాదు.. రాష్ట్ర ప్రజలది. ప్రజల కు ఇచ్చిన హామీలు.. మేనిఫెస్టో అమలుచేస్తూ శక్తివంచన లేకుండా కృషిచేస్తాం. నెంబర్-1 రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దుతాం.

- కింజరాపు రామ్మోహన్ నాయుడు, కేంద్రమంత్రి

జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో సిక్కోలు సత్తా

నరసన్నపేట/జలుమూరు, జూన్ 9: దేశంలోని ప్రతి ష్ఠాత్మక విద్యా సంస్థలైన ఐఐటీల్లో ఇంజినీరింగ్ సీట్ల భర్తీకి నిర్వహించిన జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో జిల్లా విద్యార్థులు సత్తా చాటారు. పలు వురు ఉత్తమ ర్యాం కులతో ప్రతిభ చూపారు. జలుమూరు మండలం కరవంజ గ్రామానికి చెందిన చింతు సతీష్‌కుమార్ జాతీయస్థాయిలో 637వ ర్యాంకు సాధించి ఔరా అనిపించారు. ఓబీసీ కేటగిరీలో 88వ ర్యాంకు సాధించారు. తల్లిదండ్రులు రమాదేవి, బుట్టిన్న ప్రభుత్వ ఉపాధ్యాయులు. వీరి స్వస్థలం కరవంజ కాగా.. ఉద్యోగరీత్యా పాలకొండలో ఉంటున్నారు.



సతీష్‌కుమార్



రామలింగం



సౌదీఫ్



సాయి ప్రణీత్



దీపక్

● నరసన్నపేట మండలం దూకలపాడు గ్రామానికి చెందిన అల్లు రామలింగం నాయుడు ఓపెన్ కేటగిరిలో 803 వ ర్యాంకు, ఓబీసీ విభాగంలో 118వ ర్యాంకు సాధించారు.

● నరసన్నపేట పట్టణం శ్రీరామనగర్‌కు చెందిన కోరాడ సౌదీఫ్ ఓపెన్ కేటగిరిలో 1,265వ ర్యాంకు సాధించారు.

● నరసన్నపేట మండలం సుందరాపురానికి చెందిన గొండు సాయి ప్రణీత్ ఓబీసీ విభాగంలో 826వ ర్యాంకు, ఓపెన్ కేటగిరిలో 4,377వ ర్యాంకు పొందారు. తల్లిదండ్రులు గొండు రంగారావు, వెంకటరత్నం ఇద్దరు ఉపాధ్యాయులే.

● నరసన్నపేట పాతబస్టాండ్‌కు చెందిన తంగుడు దీపక్ జాతీయస్థాయిలో 5,208 ర్యాంకు సాధించగా ఈడబ్ల్యూఎస్ విభాగంలో 596వ ర్యాంకు సాధించారు. తండ్రి పకీర్ ఆటోమొబైల్ షాపు నిర్వహిస్తున్నారు.

రామ్మోహన్‌కు కేంద్రమంత్రి పదవిపై హర్షం

- జిల్లా వ్యాప్తంగా టీడీపీ సంబరాలు
- కేక్ కటింగ్‌లు, బాణసంచాల కాల్చుతూ సందడి


కేక్‌కట్ చేసి సంబరాలు చేసుకుంటున్న టీడీపీ శ్రేణులు

అరసవల్లి: కేంద్ర మంత్రిగా శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా జిల్లా వ్యాప్తంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. ఈ మేరకు ఆదివారం శ్రీకాకుళం కార్పొరేషన్ పరిధిలోని 9వ డివిజన్ ఇన్‌చార్జి గండేపల్లి కోటేశ్వరరావు, దుర్గాభవాని ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి, బాణా సంచా కాల్చారు. ఈ సందర్భంగా పార్టీ నగర అధ్యక్షుడు మాదారపు వెంకటేష్ మాట్లాడుతూ.. దివంగత కింజరాపు ఎర్రన్నాయుడు కేంద్రమంత్రిగా గతంలో పనిచేశారని, మళ్లీ ఆయన తనయుడు రామ్మోహన్ నాయుడు ఎంపీగా హ్యాట్రిక్ విజయం సాధించి.. కేంద్రమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం జిల్లాకు గర్వకారణమన్నారు. తండ్రిని మించిన తనయుడిగా రామ్మోహన్ పేరు ప్రఖ్యాతులు పొందాలని, మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నాయకులు బొత్స చిన్నారావు, జి.దేవీ ప్రసాద్, రవి, త్రిపుర, మధు కె.గోవింద, బోనీ, డివిజన్ ప్రజలు, యువత, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కలిసిన పొందూరు నాయకులు

పొందూరు: కేంద్రమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన కింజరాపు రామ్మోహన్ నాయుడును టీడీపీ మండలాధ్యక్షుడు సీహెచ్ రామ్మోహన్, జిల్లా తెలుగు యువత ఆర్గనైజింగ్ కార్యదర్శి లోలుగు వెంకట్ తదితరులు ఆదివారం ఢిల్లీలో కలిశారు. ఈ సందర్భంగా ఆయను అభినందనలు తెలిపినట్టు చెప్పారు.


రామ్మోహన్‌తో టీడీపీ నాయకులు

పదవిపై అభినందనలు

ఎచ్చెర్ల: కేంద్ర మంత్రిగా నియమితులైన శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడును టీడీపీ నేతలు ఆదివారం న్యూ ఢిల్లీలో కలిసి అభినందనలు తెలిపారు. టీడీపీ జిల్లా మాజీ అధ్యక్షుడు చౌదరి నారాయణ మూర్తి, పార్టీ నేతలు గాలి వెంకట రెడ్డి, గూరు జగపతిబాబు, అల్లుపల్లి రాంబాబు, గాదు రామారావు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. రామ్మోహన్ హయాంలో జిల్లాలో మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావాన్ని వ్యక్తంచేశారు.


రామ్మోహన్‌ను అభినందిస్తున్న చౌదరి బాబ్జీ తదితరులు

సిక్కోలుకు మంచి రోజులు

గార: శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు కేంద్ర కేబినెట్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా మండలానికి చెందిన పలువురు టీడీపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. చిన్న వయస్సులో రాజకీయ ప్రవేశం చేసి మూడు దఫాలు ఎంపీగా విజయం సాధించి ప్రధాని మోదీ మంత్రి వర్గంలో చోటు సంపాదించడం అభినందనీయమన్నారు. రామ్మోహన్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అందుకోవాలని, సిక్కోలు ఖ్యాతిని జాతీయ స్థాయిలో ఇనుమడింపజేయాలని ఆకాంక్షించారు. రామ్మోహన్‌కు మంత్రి పదవి రావడంపై మాజీ ఏఎంసీ చైర్మన్ పీస వెంకటరమణ మూర్తి, పార్టీ నాయకులు బడగల వెంకట అప్పారావు, గుండ భాస్కరరావు, కె.ఆదినారాయణ, మళ్ల అబ్బాయినాయుడు, మళ్ల నర్సింగరావు, మళ్ల నర్సింహమూర్తి (చిట్టిబాబు), గొండు వెంకట రమణమూర్తి, కె.రమణమూర్తి, కె.జగదీష్, శిమ్మ శ్రీనివాస్, అరవల పెద్దబాబు, కైబాడి రాజు, మైగాపు ప్రభాకర రావు, గేర సురేష్, మీఎస్ గిరి, కోరాడ వెంకటరావు, పి.కృష్ణమూర్తి, పి.వైకుంఠరావు, జేసీ దేవదాస్, అట్టాడ కాశీబాబుతో పాటు పలువురు టీడీపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

రోడ్డు ప్రమాదంలో అర్చకుడి మృతి


రమేష్‌కుమార్ పాణిగ్రాహి (ఫైల్)

పలాస: జాతీయ రహదారి పలాస బైపాస్ కంబిరిగాం వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో అర్చకుడు మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. సోంపేట మండలం రామయ్యపట్నం గ్రామానికి చెందిన రమేష్‌కుమార్ పాణిగ్రాహి (45) అనే అర్చకుడు మృతి చెందాడు. ఈయన టెక్కలి మీదుగా స్వగ్రామానికి ద్విచక్ర వాహనం వెళ్తుండగా అదుపుతప్పి ఫ్లైఓవర్ రక్షణ గోడకు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. అదే గ్రామ ఆలయ అర్చకుడిగా పాణిగ్రాహి జీవనం పొందుగున్నాడు. ఈయనకు భార్య ప్రత్యూష ఉన్నారు. ఎస్ఐ పారినాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆగి ఉన్న లారీ ఢీకొని యువకుడు..


రామ్‌కుమార్ (ఫైల్)

ఎచ్చెర్ల: కుశాలపురం సమీపం నవభారత్ వద్ద జాతీయ రహదారిపై శనివారం అర్ధరాత్రి ఆగి ఉన్న లారీని ఢీకొన్న ఘటనలో ఓ యువకుడు మృతి చెందాడు. ఆదివారం పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. లావేరు మండలం బెజ్జిపురం పంచాయతీ వెంకటరావుపేట గ్రామానికి చెందిన పిస్సింటి రామ్‌కుమార్(32) ఓ కేబుల్ ఆపరేటర్ సంస్థలో మేనేజర్‌గా పనిచేస్తున్నాడు. ఆదివారం రాత్రి శ్రీకాకుళం విధులు ముగించుకుని బైక్‌పై స్వగ్రామానికి వెళ్తుండగా నవభారత్ జంక్షన్ సమీపంలో ఆగి ఉన్న లారీ ఢీకొని అక్కడికక్కడే మృతిచెందారు. రామ్‌కుమార్‌కు తల్లిదండ్రులు అప్పారావు, కళావతి ఉన్నారు. ఎచ్చెర్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎనిమిదేళ్లగా ఇక్కడే!

గార: కళింగపట్నం సంత మైదానం వద్ద బస్ షెడ్ పక్కనే ఎనిమిదేళ్లగా సుమారు 25 పెద్ద విద్యుత్ స్తంభాలు వృథాగా పడివున్నాయి. అప్పట్లో ఇక్కడ ఏర్పాటు చేసిన విద్యుత్ సబ్ స్టేషన్ కోసం తెప్పించగా, మిగిలినవి ఇక్కడ ఉంచేశారు. లక్షలాది రూపాయలు విలువ చేసే ఈ స్తంభాలు ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ పాడైపోతున్నాయి. వీటి చుట్టూ పిచ్చి మొక్కలు పెరిగిపోయాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఈ విద్యుత్ స్తంభాలను అవసరమైన చోట వినియోగించాలని, ప్రజా ధనం వృథా కాకుండా చూడాలని కోరుతున్నారు.


వృథాగా పడి ఉన్న విద్యుత్ స్తంభాలు

రామోజీరావుకు సైకత నివాళి



సరుబుజ్జిలి: జొన్నవలస సమీపంలోని సంగమేశ్వరస్వామి ఆలయం వద్ద ఈనాడు సంస్థల అధినేత చెరుకూరి రామోజీరావు మృతి చెందడంపై సైకత శిల్పి గేదెల హరికృష్ణ సైకత శిల్పం వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా పలువురు సందర్శించి నివాళులర్పించారు.

వెంకన్నకు క్షీరాభిషేకం


పూజల్లో పాల్గొన్న భక్తులు


స్వామి వారికి పంచామృత అభిషేకం

గార: మండల కేంద్రంలో గతేడాది నిర్మించిన మద్వేంకటేశ్వర స్వామి వారి ఆలయం ప్రథమ వార్షికోత్సవం ఆదివారం వైభవంగా జరిగింది. స్వామి వారికి అర్చక బృందం పంచామృత అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం స్వామి వారి అన్న ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థల దాతలు, స్థానిక పెద్దలతో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

పలాసలో చోరీ

- రెండు తులాల బంగారం అపహరణ



కిటికీ ఊచలను వంచిన దృశ్యం.. ఆధారాలు సేకరిస్తున్న క్లూస్ టీమ్

పలాస: కాశీబుగ్గ శ్రీనివాస్‌నగర్‌లో ఖాళీగా ఉన్న రెండు ఇళ్లలో దొంగతనానికి పాల్పడిన ఘటనలు బయటపడ్డాయి. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.. శ్రీనివాస్‌నగర్‌లో ఓ ఇంట్లో దొంగలు చొరబడి సామాన్లను చిందరవందర చేయగా, మరో ఇంట్లో చొరబడి రూ.1.60 లక్షల విలువైన రెండు తులాల బంగారాన్ని చోరీ చేశారు. దొంగతనం జరిగిన ఇంటి యజమాని కర్రి ఉమాపతి ఆర్మీలో పని చేస్తుండగా, అతని భార్య లోకేశ్వరి శుక్రవారం ఇంటికి తాళం వేసి వేరే ఊరికి వెళ్లారు. ఆమె లేని సమయంలో ఇంటిలో దూరి చోరీకి పాల్పడ్డారు. ఆదివారం ఆమె తిరిగి వచ్చి చూసి చోరీ జరిగినట్టు గుర్తించారు. అలాగే వీరి ఇంటి పక్కన ఉన్న నెమలిపురి భాస్కర్ ఇంట్లోకి కూడా దొంగలు దూరి సామాన్లను చిందర వందర చేశారే గాని ఎటువంటి చోరీ చేయలేదు. ఇంట్లో ఉన్న కిటికీ తలుపులు విరగ్గొట్టి దొంగలు లోపలికి ప్రవేశించిన ఘటనలు ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది. వారం రోజుల కిందటే ఐటీఐ రోడ్డులో దొంగలు చొరబడి 45 కిలోల విలువైన బంగారు ఆభరణాలు దొంగిలించిన విషయం విదితమే. వరుస దొంగతనాలు జరుగుతుండడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఘటనా స్థలానికి పోలీసులు చేరుకొని బాధితుల నుంచి వివరాలు సేకరించారు. ఆదివారం బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఘటనా స్థలానికి క్లూస్ టీమ్ వచ్చి వేలిముద్రలతో సేకరించారు.

సముద్రంలో స్నానానికి వెళ్లి వ్యక్తి గల్లంతు

శ్రీకాకుళం క్రైం: స్నేహితులతో సముద్ర స్నానానికి వెళ్లిన ఓ వ్యక్తి గల్లంతైన ఘటన ఆ కుటుంబంలో విషాదం నింపింది. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. వాడాడ పంచాయతీ అచ్చెన్నపాలెం గ్రామానికి చెందిన అలిగి రాజేష్ (33) విశాఖ జిల్లా మధురవాడలో పని చేస్తుంటాడు. ఇతడికి భార్య లావణ్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తన ఓటు హక్కును వినియోగించుకునేందుకు గ్రామానికి వచ్చిన రాజేష్.. ఆదివారం తిరిగి విశాఖ వెళ్లేందుకు బయలుదేరాడు. మధ్యాహ్నం 1.30 సమయంలో ఊరెళ్తానని చెప్పి భార్య లావణ్య వద్ద రూ.200 తీసుకున్నాడు. ఇంతలో స్నేహితులతో కలిసి కుందువానిపేట సముద్ర తీరానికి వెళ్లాడు. సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో రాజేష్ స్నానానికి సముద్రంలో దిగి లోతట్టు ప్రాంతానికి వెళ్లాడు. ఒక్కసారిగా అలల తాకిడి పెరగడంతో అతడు సముద్రంలో మునిగిపోయాడు. అతడిని కాపాడేందుకు స్నేహితులు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. దీంతో గ్రామానికి చెందిన లొట్టి రమేష్, జనార్దన్‌కు విషయం తెలియడంతో వారు గ్రామస్థులతో కలిసి రాజేష్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఫలితం లేకపోవడంతో భార్య లావణ్య రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. ఎస్ఐ వాసుదేవరావు ఆధ్వర్యంలో గాలిస్తున్నారు.


గల్లంతైన రాజేష్

చంద్రబాబును కలిసిన ఎన్ఈఆర్

రణస్థలం: టీడీపీ చంద్రబాబును ఎచ్చెర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు (ఎన్ఈఆర్) ఆదివారం ఢిల్లీలో మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా పలు అంశాలపై మాట్లాడుకున్నారు. ఈయనతో పాటు విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఉన్నారు.


ఎమ్మెల్యే ఎన్ఈఆర్ భుజం తట్టి మాట్లాడుతున్న చంద్రబాబు

లోకేష్‌ను కలిసిన కూన రవికుమార్

పొందూరు: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను విజయవాడ ఉండవల్లిలోని ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ శనివారం కలిశారు. ఈ సందర్భంగా ఆముదాలవలసలో రికార్డు స్థాయి మెజార్టీతో గెలుపొందిన రవికుమార్‌ను లోకేష్ అభినందించారు.


లోకేష్‌కు పుష్ప గుచ్ఛం అందిస్తున్న కూన

కాలినడకన అప్పన్న దర్శనానికి టీడీపీ అభిమానులు

ఆమదాలవలస: ఆమదాలవలస మునిసిపాలిటీ పరిధిలో లక్ష్ముదుపేటలోని 22వ వార్డుకు చెందిన టీడీపీ అభిమానులు తమ మొక్కులు తీర్చుకున్నారు. ఎమ్మెల్యేగా కూన రవికుమార్ విజయం సాధిస్తే తామంతా కాలికడనకతో సింహాచలం వస్తామని ఆయన అభిమానులు మొక్కుకున్నారు. ఆదివారం అక్కడి వంబరెవల్లి మురళీ, చిగురుపల్లి రాజు, బగాది కోటేష్ తదితరులు అప్పన్న దర్శనం కోసం బయలుదేరి వెళ్లారు. రవికి మంత్రి పదవి లభిస్తే కాలినకడన ద్వారా తిరుపతికి వెళ్లి మొక్కు తీర్చుకుంటామన్నారు.


అప్పన్న దర్శనానికి బయలుదేరిన దృశ్యం

ముగిసిన లాఫింగ్ క్లబ్ శిక్షణ శిబిరం


ముగింపు వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు

శ్రీకాకుళం కల్చరల్: గత నెల రోజులుగా నగరంలోని లాఫింగ్ క్లబ్ అధ్యక్షుడు మిమిక్రీ నందికేశ్వరరావు బీఎస్ఎం పట్నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరాలు ఆదివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా నెలరోజుల పాటు వేసవి శిక్షణ శిబిరంలో ఆటలు, పాటలు, చిత్రలేఖనం, క్విజ్ తదితర పోటీల్లో విద్యార్థులకు శిక్షణ ఇచ్చి పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు, సర్టిఫికేట్లు కూడా అందచేశారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు నిక్కు హరి సత్యనారాయణ, రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్‌మోహన్‌రావు, లైన్స్‌క్లబ్ ప్రతినిధులు నటుకుల మోహన్, పొన్నాడ రవి, సురంగి మోహన్‌రావు, బాడాన దేవభూషణ్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చింతామణి అమ్మవారి చల్లదనం


ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

కవిటి: కవిటిలో చింతామణి అమ్మవారి చల్లదనం కార్యక్రమం జనసేన నాయకులు లోళ్ల రాజేష్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళికా వేషం, సాంస్కృతిక కార్యక్రమాలతో గజముద్దలు, ఘటాలతో ఊరేగించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఆదిత్యుని దర్శనానికి పోటెత్తిన భక్తజనం

అరసవల్లి: అరసవల్లి సూర్య నారాయణ స్వామి వారి దర్శనానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. క్యూలైన్లన్నీ భక్తులతో కిక్కిరిసిపోయాయి. ఉచిత క్యూలైన్లలో, వంద రూపాయల క్యూలైన్లలో భక్తులు గంటల కొద్దీ వేచి ఉన్నారు. ఒకవైపు ఎండ, మరోవైపు తీవ్రమైన ఉక్కపోతతో భక్తులు ఇబ్బందిపడ్డారు. కాగా ఆదివారం ఒక్కరోజు స్వామివారికి రూ.9,75,906 ఆదాయం లభించింది. ఇందులో టిక్కెట్ల అమ్మకం ద్వారా రూ.6,09,300, విరాళాల రూపంలో రూ.95,201, ప్రసాదాల రూపంలో రూ.2,71,405 లభించాయని ఆలయ ఈవో ఎస్.చంద్రశేఖర్ తెలిపారు.


క్యూలో వేచి ఉన్న భక్తులు

కుటుంబ సమేతంగా ఎస్పీ

ఎస్పీ జీఆర్ రాధిక కుటుంబ సమేతంగా అరసవల్లి సూర్యనారాయణ స్వామివారిని దర్శించుకున్నారు. అలాగే అనకాపల్లి ఎస్పీ కేవీ మురళీకృష్ణ కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ అర్చకులు స్వాగతం పలికి వేదమంత్రాలతో ఆశీర్వదించారు. స్వామివారి జ్ఞాపికను ఆలయ ఈవో చంద్రశేఖర్ వారికి అందజేశారు.

శ్రీకూర్మనాథుని సన్నిధిలో అనకాపల్లి ఎస్పీ

గార: శ్రీకూర్మంలోని కూర్మనాథుని ఆదివారం అనకాపల్లి ఎస్పీ కేవీ మురళీకృష్ణ దంపతులు దర్శించుకున్నారు. లక్ష్మీ తాయారు సన్నిది, తాబేళ్ల పార్కు, శ్వేతపుష్కరిణిలను సందర్శించారు. వేద పండితులు ఆశీర్వచనం అందచేశారు. స్వామి వారి ప్రసాదాన్ని అర్చకులు అందచేశారు.


స్వామి వారి ప్రసాదాన్ని అందిస్తున్న అర్చకులు

చిగురువలస టీడీపీ విజయోత్సవాలు

సరుబుజ్జిలి: చిగురువలసలో ఆదివారం టీడీపీ నాయకులు విజయోత్సవాలు నిర్వహించారు. రాష్ట్రంలో ఎన్డీఏ కూటమితో పాటు ఆమదాలవలస నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి కూన రవికుమార్ ఎన్నికల్లో విజయం సాధించడంతో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి శివ్వాల సూర్యనారాయణ, జనసేన నియోజకవర్గ కన్వీనర్ పేడాడ రామ్మోహన్, టీడీపీ నాయకులు అంబళ్ల రాంబాబు, కిల్లి సిద్ధార్థ, కందుల వెంకటరావు కేక్‌ను కట్ చేశారు. అనంతరం మూడు వేల మందికి టీడీపీ నాయకులు పల్లి రాము, బసవ ఉమామహేశ్వరరావు, అత్తులూరు హరి, గిరి, తోట రాంబాబు, ఎస్.రాజారావు, కొర్ను సూర్యనారాయణ భోజనాలు ఏర్పాట్లు చేశారు.

క్రికెట్ విజేత రాపాకపుట్టుగ

కవిటి: గొండ్యాలపుట్టుగలో నిర్వహించిన భూలోకమాత క్రికెట్ పోటీల్లో రాపాకపుట్టుగ విజేత నిలవగా కె.కొత్తూరు ద్వితీయస్థానంలో నిలిచింది. విజేతలకు గొండ్యాలపుట్టుగ శ్రీశయన సంఘ అధ్యక్షుడు భాస్కరరావు, సభ్యులు జానకిరావు, దేవాడ దుర్యోధన, బైరెడ్ల జయరాం, రమణమూర్తి బహుమతులు అందజేశారు.

విద్యార్థులను ముందుండి నడిపించేది ఎస్ఎఫ్ఐ

ఆమదాలవలస: విద్యార్థులను ముందుండి నడిపించేది ఎస్ఎఫ్ఐ మాత్రమేనని జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి గొంటి గిరిధర్ తెలిపారు. ఆదివారం మున్సిపాలిటీలోని చింతాడలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులు రెండో రోజు ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో యువత మత్తు పదార్థాలకు బానిస అవుతున్నందని, దీనిని అరికట్టడానికి ప్రభుత్వ పరంగా కృషి చేస్తున్నా, ఆ కృషికి ఎస్ఎఫ్ఐ తోడ్పాటు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు డి.చందు, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.సంతోష్, యు.దుర్గాప్రసాద్, ఎం.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

అ'పూర్వ' కలయిక

అరసవల్లి: సింగుపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1991-92 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు తిరిగి అదే పాఠశాలలో వారి వారి కుటుంబ సభ్యులతో ఆదివారం కలుసుకున్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో వారు తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. ఆనాడు తమకు విద్యా బుద్ధులు నేర్పిన గురువులను శ్రీకాకుళం ఎమ్మెల్యే సతీమణి స్వాతి శంకర్ చేతుల మీదుగా సత్కరించారు. ఈ కలయిక ఎన్నో మధురానుభూతులను మిగిల్చిందని, తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధికి సహకరిస్తామని నిర్వాహకులు తెలిపారు.


స్వాతీ శంకర్‌ను సత్కరిస్తున్న పూర్వ విద్యార్థులు


గార హైస్కూల్ రోడ్డు వద్ద పగలూ రాత్రి వెలుగుతున్న వీధి లైటు

పగలూ.. వెలుగుతూనే..

గార: మండల కేంద్రం గారలో హైస్కూల్ రోడ్డు వద్ద ఆర్అండ్‌బీ రోడ్డు పక్క వీధిలోని హైస్కుల్ వద్ద గల విద్యుత్ స్తంభానికి ఉన్న బల్బు గతేడాది నుంచి పగలూ.. రాత్రీ వెలుగుతూనే ఉందని పలువురు వాపోతున్నారు. దీనిపై సంబంధి సిబ్బంది కనీసం పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

కవిటిలో డెంగ్యూ కలకలం

కవిటి: కవిటి మండలంలో డెంగ్యూ కేసులు నమోదవుతుండడంతో కలకలం రేగుతోంది. బట్టివానిపాలెం, సీహెచ్ కపాసుకుద్ది, కర్రివానిపాలెంతోపాటు కవిటిలోని పాతకాలనీలో పలువురు డెంగ్యూ బారినపడ్డారు. చాలా మందికి ప్లేట్‌లెట్స్ సంఖ్య పూర్తిగా తగ్గిపోతుండడంతో జ్వరంతో బాధపడుతూ ఆస్పత్రుల్లో చేరుతున్నారు. ఈ విషయంపై కవిటి సీహెచ్‌సీ వైద్యులు పి.రాంజీని వివరణ కోరగా కొద్దిరోజులుగా జ్వరాలతో బాధపడుతున్నవారు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారని తెలిపారు. మూడు నాలుగు రోజుల్లో వంద కేసులు నమోదు చేశామన్నారు. వీటిలో డెంగ్యూ అనుమానం వల్ల శాంపిళ్లను పంపించామని తెలిపారు. చాలామందికి ప్లేట్‌లెట్స్ తక్కువగా ఉన్నట్టు తేలిందన్నారు. మెరుగైన వైద్యసేవలు అందజేస్తున్నామని తెలిపారు.

ప్రశాంతంగా లాసెట్

ఎచ్చెర్ల: లా కోర్సుల్లో ప్రవేశం కోసం జిల్లాలో నాలుగు కేంద్రాల్లో ఆదివారం నిర్వహించిన లాసెట్ ప్రశాంతంగా జరిగింది. శ్రీ శివానీ ఇంజనీరింగ్ కళాశాల (చిలకపాలెం), శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల(ఎచ్చెర్ల), కోర్ టెక్నాలజీస్ (నరసన్నపేట)ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ (టెక్కలి)లో ఆన్‌లైన్ విధానంలో నిర్వహించిన ఈ పరీక్షకు 621 మందికిగానూ 549మంది హాజరయ్యారు. 72 మంది గైర్హాజరయ్యారు.

శివానీ కళాశాల ప్రిన్సిపాల్‌కు జాతీయ అవార్డు

ఎచ్చెర్ల: శివానీ ఇంజనీరింగ్ కళాశాల (చిలకపాలెం) ప్రిన్సిపాల్ వై.శ్రీనివాసరావుకు భారత ఎడ్యుకేషన్ ఎక్స్‌లెన్స్ అవార్డు లభించింది. గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో విద్యాకాంతులు నింపడంలో, సాంకేతిక విద్యపై సంపూర్ణ అవగాహన కల్పించడంలో కృషి చేసిన ఈయనకు ఈ అవార్డును అందజేశారు. ఆంధ్రా యూనివర్సిటీ (విశాఖ)లో ఏపీసీటీఈ చీఫ్ కోఆర్డినేటర్ డాక్టర్ బుద్ధా చంద్రశేఖర్, ఏయూ వీసీ పీవీజీడీ ప్రసాదరెడ్డి చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నారు. ఈయనకు అవార్డు రావడంపై కళాశాల యాజమాన్యం ప్రతినిధులు, అధ్యాపకులు అభినందించారు.

ధనరాజ తులసమ్మ సంబరం

ఇచ్ఛాపురం: లొద్దపుట్టిలోని ధనరాజ తులసమ్మతల్లికి సంబరం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచే ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు, అష్టోత్తర పూజలు జరిగాయి. చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు అధికసంఖ్యలో వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు.

శివపార్వతుల కల్యాణానికి పందిరిరాట

ఇచ్ఛాపురం: పట్టణంలోని చిదంబరేశ్వరాలయంలో శివపార్వతుల కల్యాణం పురస్కరించుకుని ఆదివారం పందిరిరాట కార్యక్రమం వేశారు. ఈసందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శివపార్వతులకు ప్రత్యేక అలంకరించారు.

అంబరాన టీడీపీ సంబరాలు



పల్లిసారధి గ్రామంలో డ్యాన్సులు చేస్తున్న క్యాడర్

వజ్రపుకొత్తూరు: టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి రాష్ట్రంలో విజయం సాధించడంతో గ్రామాల్లో విజయోత్సవాలు, కార్యకర్తల మొక్కుల చెల్లింపు తదితర కార్యక్రమాలు చేపడుతున్నారు. వజ్రపుకొత్తూరు మండలం పల్లి సారధి, గరుడభద్ర, మర్రిపాడు, టి.గడివూరు గ్రామాల్లో ఆదివారం టీడీపీ, జనసేన నేతలు విజయోత్సవాలు నిర్వహించారు. వీధుల్లో ర్యాలీ చేపట్టి జై టీడీపీ, జై జనసేన అంటూ నినాదాలు చేశారు. అంతకు ముందు కంచి కామాక్షి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. పెద్ద ఎత్తున యువత, మహిళలు పాల్గొన్నారు.


మొక్కు చెల్లించుకున్న యువత



లోవ ఆలయానికి మొక్కు చెల్లించేందుకు వెళ్లిన కార్యకర్తలు

నరసన్నపేట: సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం, నరసన్నపేట నుంచి బగ్గు రమణమూర్తి విజేతగా నిలవడంతో బొరిగివలస గ్రామానికి చెందిన యువకులు ఆదివారం తుని సమీపంలోని లోవ తలుపులమ్మ తల్లికి మొక్కును చెల్లించుకున్నారు. గ్రామంలో ఎమ్మెల్యే అభ్యర్థి బగ్గు రమణ మూర్తి గెలుపు కోసం కృషి చేసిన యువకులు తంగి తారకేశ్వరరావు ఆధ్వర్యంలో వాహనాల్లో లోవ గ్రామానికి వెళ్లి తలుపులమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించారు. యూత్ ఐకాన్ కింజరాపు రామ్మోహన్‌నాయుడుకు కేంద్ర మంత్రి పదవి రావడంపై వీరంతా ఆనందం వ్యక్తంచేశారు.

శిరీష గెలుపు నేపథ్యంలో..



కాశీబుగ్గ: మొక్కులు తీర్చేందుకు వెళుతున్న దృశ్యం

కాశీబుగ్గ: పలాస నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గౌతు శిరీష గెలుపు, రాష్ట్రం ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పట్టణంలోని పదో వార్డు జనసేన, టీడీపీ నాయకులు ఆదివారం పెంపోలమ్మ, పాతపట్నం అమ్మవారికి మొక్కులు తీర్చారు. అమ్మవారికి మహిళలు ప్రత్యేక పూజలు చేసి ముర్రాటలతో చల్లదనం చేశారు. అలాగే అన్నదానం చేశారు. కార్యక్రమంలో స్థానిక నేతలు శ్రీకాంత్, కామేశ్వరరావు, కె.ప్రసాదరావు, పెంటారావు, వైకుంఠరావు, మోహన్, గోవింద్, సతీష్, అజయ్, గిరి, ప్రశాంత్, కామేష్ తదితరులు పాల్గొన్నారు. ● **కొత్తూరు:** ఓండ్రుజోల గ్రామంలో ఎంజీఆర్ విజయోత్సవ సభ ఆదివారం నిర్వహించారు. ఎమ్మెల్యే మామిడి గోవిందరావు సతీమణి సుదీష్ణ, కుమారుడు సాయిగణేష్ విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్నారు. మేళతాళాలు, డ్యాన్సులతో కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం వారు కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అలాగే ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు కేంద్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా క్యాడర్ ఆనందోత్సాహాలతో డ్యాన్సులు చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు లోతుగెడ్డ తులసీవర ప్రసాదరావు, బైరాగినాయుడు, లోతుగెడ్డ లక్ష్మీనారాయణ, రేగేటి కన్నయ్య స్వామి, ఎద్దు దాసునాయుడు, భమిడి రాజు, కొయిలాపు శ్రీనివాసరావు, గెడ్డవలస కమలాకర్, ఆరుబోల దశరథ, పడాల వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గ్రామదేవతకు మొక్కు చెల్లించి..

నందిగాం: కూటమి అఖండ విజయాన్ని సాధించడంతో పెద్దలవునిపల్లి పంచాయతీ చిన్నలవునిపల్లిలో పార్టీ శ్రేణులు ఆదివారం గ్రామదేవతకు మొక్కులు తీర్చారు. వి.వసంతరావు తదితరుల ఆధ్వర్యంలో కార్య కర్తల కుటుంబాలు గ్రామదేవత పాలపోలమ్మ గుడికి ఊరేగింపుగా వెళ్లి చల్లదనం చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు, ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయుడు పేరుతో పూజలు నిర్వహించారు. బాణసంచా కాల్చి విజయోత్సవాలు నిర్వహించారు.

పాతపట్నంలో..

పాతపట్నం: పాతపట్నం ఎమ్మెల్యేగా మామిడి గోవిందరావు ఎన్నికవడంపై టీడీపీ క్యాడర్ విజయోత్సవాలను పలు గ్రామాల్లో నిర్వహించింది. పాతపట్నం పరిధి హెచ్.గోపాలపురం, గాయత్రీ నగర్ దిగువ కండ్ర వీధుల్లో ఆదివారం రాత్రి సంబరాలు నిర్వహించారు. కార్యక్రమాల్లో టీడీపీ మండల, పట్టణ అధ్యక్షులు సైల బాబీ, సైలాడ సతీష్ తదితరులు పాల్గొన్నారు.



కొత్తూరు: కేక్‌ను కట్ చేస్తున్న ఎమ్మెల్యే సతీమణి సుదీష్ణ, కుమారుడు సాయి గణేష్



నందిగాం: గ్రామదేవతకు మొక్కులు తీర్చుకుంటున్న టీడీపీ శ్రేణులు



పాతపట్నం: హెచ్.గోపాలపురంలో విజయోత్సవంలో కేక్ కట్ చేస్తున్న నేతలు

కేంద్రమంత్రిగా రామ్మోహన్ నాయుడు

గ్రామాల్లో ఉత్సవాలు



నందిగాం: బెజ్జిపల్లిలో పాలభిషేకం



టెక్కలిలో ప్రధానిగా మోదీ, మంత్రిగా రామ్మోహన్‌నాయుడు ప్రమాణ స్వీకారాన్ని వీక్షిస్తున్న కూటమి శ్రేణులు

టెక్కలి: కేంద్రమంత్రిగా కింజరాపు రామ్మోహన్‌నాయుడు ఆదివారం రాత్రి ప్రమాణ స్వీకారం చేయడంతో నిమ్మాడలో సంబరాలు అంబరాన్ని తాకాయి. నాడు కేంద్రమంత్రిగా ఎర్రన్నాయుడు, నేడు కుమారుడు రామ్మోహన్ నాయుడు కేంద్రమంత్రిగా పదవి స్వీకరించడంతో క్యాడర్ బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచి ఆనందం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా చిన్నారుల కోలాట ప్రదర్శన ఆకట్టుకుంది. కార్యక్రమంలో సర్పంచ్ కింజరాపు సురేష్, లాయర్ అచ్చెన్నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఈడీ స్క్రీన్‌పై తిలకిస్తూ..

కేంద్ర మంత్రిగా కింజరాపు రామ్మోహన్‌నాయుడు ఆదివారం బాధ్యతలు చేపట్టడంతో కూటమి శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. ఆదివారం రాత్రి ఇందిరాగాంధీ కూడలిలో ఎల్ఈడీ స్క్రీన్‌ను ఏర్పాటుచేసి ప్రధాని మోదీ, మంత్రిగా రామ్మోహన్ నాయుడు ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని వీక్షించారు. అనంతరం బాణాసంచా కాలుస్తూ కేక్‌లు కట్‌చేసి మిఠాయిలు తినిపించుకున్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బగాది శేషగిరిరావు, బీజేపీ నాయకులు వేణుగోపాల్, నేతలు బూరి నరేంద్ర యాదవ్, లాడి శ్రీనివాసరావు, దోని బుజ్జి, చాపర గణపతిరావు, హనుమంతు రామకృష్ణ, లవకుమార్, కామేసు, మామిడి రాము, పోలాకి షణ్ముఖరావు తదితరులున్నారు. అక్కవరవీధిలో కూడా రామ్మోహన్‌నాయుడు కేంద్రమంత్రిగా నియామకంతో కోళ్ల లవకుమార్ ఆధ్వర్యంలో కేక్‌లు కట్ చేసి పంచిపెట్టారు. నందిగాం మండలం బెజ్జిపల్లిలో రామ్మోహన్ పటానికి పాలభిషేక చేశారు.

మెళియాపుట్టిలో..

మెళియాపుట్టి: శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు కేంద్ర మంత్రిగా నియమితుల వడంపై మెళియాపుట్టిలో ఆదివారం సంబరాలు నిర్వహించారు. ఒకరికొకరు కరచాలనం చేసుకుని శుభా కాంక్షలు తెలుపు కున్నారు. రామ్మోహన్ నాయుడుకు కేంద్ర మంత్రి పదవి రావడంపై టీడీపీ నాయకులు రాజశేఖర్‌రెడ్డి,బి.పరమేష్‌రెడ్డి, సంధ్య, లలితకుమారి, హర్షం వ్యక్తంచేశారు.

హిరమండలంలో..

హిరమండలం: జిల్లా నుంచి ఎంపీగా హ్యాట్రిక్ సాధించి కేంద్రమంత్రిగా కింజరాపు రామ్మోహన్ నాయుడు ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ఆదివారం హిరమండలంలో సంబరాలు నిర్వహించారు. బ్యారేజీ సెంటర్‌లో జడ్పీటీసీ పి.బుచ్చిబాబు ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి, టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు బర్రి సురేష్, కొర్ను సింహాచలం, ఎస్.గోవింద, పి.శ్రీధర్, మిన్నారావు, సంతోష్ పండా పాల్గొన్నారు.

ఎంపీకి మంత్రి పదవిపై బగ్గు హర్షం

నరసన్నపేట: టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు శ్రీకాకుళం జిల్లాకు ప్రత్యేక గుర్తింపు ఇచ్చి కేంద్ర స్థాయిలో ఖ్యాతిని నిలబెట్టారని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కేంద్ర మంత్రిగా నాడు ఎర్రన్నాయుడు, నేడు రామ్మోహన్ నాయుడులను ఎంపిక చేసి ఉత్తరాంధ్రపై ప్రత్యేకించి శ్రీకాకుళం జిల్లాకు గుర్తింపునిచ్చి మమకారాన్ని మరోసారి చూపించడం ఆనందంగా ఉందన్నారు. రామ్మోహన్‌నాయుడు మంత్రి పదవి చేపట్టడం జిల్లా వాసులకు గర్వ కారణమన్నారు. అంతకు ముందు వివిధ శాఖల అధికారులు, జై దుర్గాభవానీ టాక్సీ యూనియన్ నాయకులు ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తిని కలిసి అభినందించారు.



ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అభినందిస్తున్న వెలుగు సిబ్బంది

అచ్చెన్నను కలిసిన ఎమ్మెల్యేలు



కొత్తూరు/టెక్కలి/పాతపట్నం: టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, టెక్కలి ఎమ్మెల్యే కింజరాపు అచ్చె న్నాయుడును ఆదివారం పాతపట్నం, ఇచ్ఛాపురం ఎమ్మెల్యేలు మామిడి గోవిందరావు, బెందాళం అశోక్ మర్యాద పూర్వకంగా కలిశారు. విజయవాడలోని కరెన్సీ నగర్‌లోని ఆయన స్వగృహంలో కలిసి పుష్పగుచ్ఛం అందించారు. రాష్ట్రం లోనూ, జిల్లాలోనూ కూటమి అభ్యర్థులు విజయం సాధించడం ఆనందంగా ఉందని వారన్నారు.



హిరమండలంలో కేక్ కట్ చేస్తున్న జడ్పీటీసీ బుచ్చిబాబు, టీడీపీ నాయకులు



మెళియాపుట్టిలో సంబరాలు నిర్వహిస్తున్న నేతలు

దమయంతి మృతి ప్రజా ఉద్యమానికి లోటు

పలాస: పీవోడబ్ల్యూ జిల్లా కార్యదర్శిగా ఉంటూ తమ్మినేని దమయంతి చేసిన పోరాటాలు చిరస్మరణీయమని, ఆమె మృతి ఉద్యమానికి తీరని లోటని వక్తలు అన్నారు. ఆదివారం స్థానిక సూదికొండ కాలనీ సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి వంకల మాధవరావు అధ్యక్షతన దమయంతి సంస్మరణ సభ నిర్వహించారు. దమయంతి పీడిత ప్రజల పక్షాన నిలిచి వారి సంక్షేమం కోసం పోరాటం చేశారన్నారు. దివంగత నేత సైల చంద్రమ్మతో కలిసి ఆమె కీలకపాత్ర పోషించారన్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు వీరాస్వామి, పాపయ్య రామారావు, ఈశ్వరమ్మ, చంద్రయ్య తాతారావు తదితరులు పాల్గొన్నారు.

వరి విత్తనాలు అందించాలి

మందస: రైతుభరోసా కేంద్రాల ద్వారా రైతులకు వరి విత్తనాలు రాయితీపై పంపిణీ చేయాలని మహేంద్రరైతు సంఘం అధ్యక్షుడు బెస్త కామేశ్వరరావు ఒక ప్రకటనలో కోరారు. వరి విత్తనాలు వేసేందుకు ఇప్పటికే రైతులు మడులను సిద్ధం చేశారన్నారు. ఇప్పటివరకు విత్తనాల పంపిణీకి అధికారులు చర్యలు తీసుకోక పోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

జీడి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

హరిపురం: జీడి రైతులను ఆదుకొనేలా నూతన ప్రభుత్వం కృషి చేయాలని పలాస నియోజకవర్గ రైతాంగ సమస్యల సాధన కమిటీ అధ్యక్షుడు మామిడి మాధవరావు అన్నారు. హరిపురం మార్పు ట్రస్టు భవనంలో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు పండించే ప్రతి పంటను ఆర్బీకేల ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, 80 కిలోల జీడి పిక్కల బస్తా రూ.16 వేలకు కొనుగోలు చేయాలన్నారు. అనంతరం రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై కరపత్రాన్ని విడుదల చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు బెస్త కామేశ్వరరావు, ముకుందరావు, కొర్ల హేమారావుచౌదరి, దాసరి శ్రీరాములు, పుచ్చ దుర్యోధన తదితరులు పాల్గొన్నారు.

శ్రీముఖలింగేశ్వరుని ఆలయానికి భక్తుల తాకిడి

జలుమూరు: శ్రీముఖలింగంలోని శ్రీముఖలింగేశ్వరస్వామి దర్శనానికి ఆదివారం భక్తులు పెద్దసంఖ్య లో తరలివచ్చారు. శ్రీముఖలింగం పరిసర గ్రామాలతో పాటు జిల్లా నలుమూలల నుంచి వందలాది మంది భక్తులు వచ్చి స్వామికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు.

సన్మార్గంలో నడవాలి

పోలాకి: ఆధ్యాత్మికతతోనే ఆరోగ్యం వస్తుందని, సన్మార్గంలో నడచుకోవాలని పార్వతీపురం స్వామి సేవా సమితి కార్యదర్శి కంచుమోజు రామమోహనరావు అన్నారు. చింతాడపేట గ్రామంలో ఆదివారం సత్సంగం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భక్తి భావం అలవరచుకోవాలన్నారు. మధ్యాహ్నం నారాయణసేవ నిర్వహించారు. కార్యక్రమంలో బమ్మిడి విశ్వనాథం, జల్లు నారాయణరావు, బి.అప్పలనాయుడు, కె.అనంతరావు, ఎస్.లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షలో ప్రతిభ

వజ్రపుకొత్తూరు: బాతుపురం గ్రామానికి చెందిన బత్తిన అవినాష్ ఐఐటీ జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో జాతీయ స్థాయిలో 17,262 ర్యాంకు, ఓబీసీ విభాగంలో 4,229 ర్యాంకు సాధించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని గ్రామస్థులు తల్లిదండ్రులు అభినందించారు. ● **కాశీబుగ్గ:** జేఈఈ మెయిన్స్ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో పలువురు విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. అమృత తమ్మినేనికి ఓపెన్ కేటగిరిలో 4,557, (865 కేటగిరి ర్యాంకు), జి.గుణశేఖర్ ఓపెన్ కేటగిరిలో 4828 (కేటగిరి 541) సాధించారు. అదే విధంగా కె.సుధాన్వి ఓపెన్ కేటగిరిలో 6455 ర్యాంకు, హితిన్‌సాయికి 9454 ర్యాంకులు సాధించారు. వీరంతా స్థానికంగా ఓ ప్రైవేటు విద్యా సంస్థలో చదివారు.

మాజీ మంత్రి ప్రకటనలపై చర్యలు తీసుకోండి

● పోలీసులకు ఫిర్యాదు చేసిన టీడీపీ నేతలు

పలాస: మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు చేస్తున్న ప్రకటనలు ప్రజల్లో విద్వేషాలు రెచ్చగొట్టేలా ఉన్నా యని, తక్షణం ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి లొడగల కామేశ్వరరావు యాదవ్ కోరారు. ఈ మేరకు శనివారం రాత్రి కాశీబుగ్గ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కిడ్నీ పరిశోధన కేంద్రం వద్ద ఎన్నికల కోడ్ కారణంగా వైఎస్ఆర్ పేరు, శిలాఫలకాలపై ఉన్న పేర్లపై అం టించిన కాగితాలను కోడ్ ముగియగానే ఈనెల 6న ఆసుపత్రి పారిశుధ్య సిబ్బంది బహదూర్ తొలగించే క్రమంలో రేడియం స్టిక్కర్లు తొలగాయని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై టీడీపీ నాయకులే ఉద్దేశ పూర్వకంగా తొలగించారని ఆరోపిస్తూ రెచ్చగొట్టేలా మాజీ మంత్రి ప్రకటనలివ్వడం దారుణమన్నారు. అసత్య ఆరోపణలు చేసిన మాజీ మంత్రిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయమై కాశీబుగ్గ సీఐ విజయానంద్‌ను వివరణ కోరగా లిఖితపూర్వకంగా ఫిర్యాదు అందిందని, దీనిపై వాస్తవాలు పరిశీ లించి కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు.

కీర్తికిరీట్ కృష్ణ చంద్రగజపతి పుస్తకావిష్కరణ

ఒడిశా

పర్లాకిమిడి, జూన్9: మహారాజా కృష్ణచంద్ర గజపతి రాష్ట్రానికి చేసిన సేవలు చిరస్మరణీయమని జిల్లా న్యాయాధికారి ప్రణబ్‌కుమార్ రౌత్రాయ్ అన్నారు. స్థానిక విశ్వనాథ కల్యాణ మండపంలో సిద్ధాంత సాహిత్య సంస్థ ఆధ్వర్యంలో మహారాజా కృష్ణచంద్ర గజపతి పేరిట రాసిన కీర్తి కిరీట్ పుస్తకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. ఒడిశా రాష్ట్ర అవతరణ నుంచి గజపతి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పూర్ణచంద్ర మహాపాత్రో, అన్నపూర్ణాదేవి, అసిత్ మహంతి, సుబ్రాన్స్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అడుగంటి 'నది'

● తీర గ్రామాల్లో నీటి ఎద్దడి



బుచ్చిపేట వద్ద ఎడారిని తలపిస్తున్న వంశధార నది

నరసన్నపేట: వంశధార నదిలో నీరు ఒక్కసారిగా తగ్గడంతో నదీ తీర ప్రాంతాల్లోని ప్రజలు తాగు నీటికి అల్లాడు తున్నారు. ఉప్పరిపేట, అంబాజిపేట, మడపాం తదితర గ్రామాల ప్రజలు వంశధార నదిలోని నీటినే వినియోగిస్తున్నారు. గత వారం రోజులుగా నీరు తగ్గి పోవడంతో ప్రజలు ఇక్కట్లకు గురవుతు న్నారు. మండలంలో ఏడు పంచాయతీల ప్రజలు నదిపైనే ఆధారపడుతున్నారు. గృహావసరాలు, పశువులకు ఈ నీటినే వినియోగిస్తున్నారు. ఒక్కసారిగా వంశధార నది ఎడారిని తపిస్తుండడంతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. దీనివల్ల భూగర్భ జలాలు ఇంకిపోయి బోర్లు, బావుల్లో కూడా నీరు తగ్గిపోయే ప్రమాదముందని లుకలాం మాజీ సర్పంచ్ కేఎల్ ప్రసాద్ తెలిపారు.

నీట్ పరీక్ష పేపర్ లీకేజీపై విచారణ చేయాలి



మాట్లాడుతున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

కాశీబుగ్గ: దేశవ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో చదివేందుకు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన నీట్ పరీక్ష ఫలితం, లీకేజీపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ రవి డిమాండ్ చేశారు. ఆదివారం కాశీబుగ్గలో విలేకరులతో మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన ఫలితాల్లో ఆరుగురు విద్యార్థులకు 720 మార్కులకు 720 రావడం, వీరంతా ఒకే పరీక్ష సెంటర్‌కి సంబంధించిన వారు కావడం అనేక అనుమానాలకు తావిస్తోందన్నారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై కేంద్ర ప్రభుత్వం తక్షణమే విచారణ చేయించి మెడికల్ విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా వేలాదిమంది ప్రతిభ కలిగిన విద్యార్థులు మెడికల్ విద్యకు దూరమవుతున్నారన్నారు. సమావేశంలో నాయకులు పవన్, జశ్వంత్, ధను తదితరులు పాల్గొన్నారు.

ఇరుకు రహదారితో ఇబ్బందులు



దిమ్మిడిజోలలో ఇరుకుగా ఉన్న మెయిన్ వీధి

నందిగాం: పెద్దతామరాపల్లి-తూముకొండ రహదారిలోని దిమ్మిడిజోలలో మెయిన్‌వీధిలో ఇరుకు రహ దారితో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రధాన మార్గంగా ఆర్అండ్‌బీ నేతృత్వంలో నిర్మాణం జరిగినప్పటికీ ఇక్కడ రహదారి విస్తరించకపోవడంతో వాహనదారులు తప్పించుకునేందుకు అష్టకష్టాలు పడాల్సి వస్తోంది. ముఖ్యంగా అత్యవసర సమయంలో వచ్చే అంబులెన్స్‌లు వచ్చేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రోగుల్ని సకాలంలో గమ్య స్థానాలకు చేర్చాలంటే వాహనదారులకు కష్టంగా మారింది. ఇప్పటికైనా రహదారిని విస్తరించి వాహనచోదకులకు, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరుతున్నారు.

అన్ని గ్రామాల్లో సేవా కార్యక్రమాలు

శ్యామలాపురం(ఎల్.ఎన్.పేట): అన్ని గ్రామాల్లో సత్యసాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను విస్తరిస్తున్నట్లు హిరమండలం జోనల్ కన్వీనర్ చంటి తెలిపారు. శ్యామలాపురంలో ఆదివారం సత్యసాయి జీవిత చరిత్రకు సంబంధించిన అంశాలను ప్రొజెక్టర్ ద్వారా ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవా లను పురస్కరించుకొని 2025 సంవ త్సరానికి మండలంలోని మారుమూల గ్రామాల్లో కూడా సత్యసాయి సేవాసంస్థ ద్వారా ప్రజలకు వివిధ రకాల సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ సేవా కార్యక్రమాల వల్ల ప్రజల్లో ఆధ్యాత్మికత, ఐక్యత వెల్లివిరుస్తుందన్నారు. కార్యక్రమంలో సత్యసాయి భజన మండలి మండల కన్వీనర్ ఎ.నారాయణ రావు, బాలవికాస్ గురువు శైలజ, నాయుడు, సాయి, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

అభయాంజనేయస్వామికి పూజలు



జలుమూరు: కరవంజ పంచాయతీ మట్టవానిపేటలో అభయాంజనేయ స్వామి ఆలయ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా మూడోరోజు స్వామికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. కరవంజ, మట్టవానిపేట గ్రామాలతో పాటు పరిసర గ్రామాల భక్తులు స్వామిని దర్శించుకుని అన్నప్రసాదం స్వీకరించారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

వర్మపై దాడి.. పవన్ సీరియస్..!



- వన్నెపూడి ఘటనపై విచారణకు ఆదేశం
- కో-ఆర్డినేటర్ శ్రీనివాస్‌కు బాధ్యతలు
- వారం రోజుల్లో పిఠాపురానికి జనసేనాని
- నివేదిక అందగానే బాధ్యులపై చర్యలు
- జనసైనికులు సంయమనం పాటించాలి: నాగబాబు

అమరావతి (ఆంధ్రజ్యోతి), పిఠాపురం, జూన్ 9: పిఠాపురంలో జనసేన గెలుపు కోసం తీవ్రంగా శ్రమించిన మాజీ ఎమ్మెల్యే వర్మపై కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం వన్నెపూడిలో జరిగిన దాడిని పార్టీ అధినేత పవన్ కల్యాణ్ సీరియస్‌గా తీసుకున్నారు. ఈ సంఘటన వెనుక ఎవరున్నారు..? అనే దానిపై వివరాలు సేకరించాలని ఆదేశించారు. దీనిపై విచారణ జరిపే బాధ్యతలను పిఠాపురం కో-ఆర్డినేటర్ మర్రెడ్డి శ్రీనివాస్ అప్పగించారు. ప్రస్తుతం ఆయన నరేంద్ర మోదీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొనేందుకు టీడీపీ అధినేత చంద్రబాబుతో కలిసి ఆదివారం ఢిల్లీ వెళ్లారు. అక్కడి నుంచి వచ్చిన తర్వాత ఈ నెల 12న జరిగే చంద్రబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమంలో బిజీబిజీగా ఉంటారు. అనంతరం ఆయన పిఠాపురం వెళ్లి అక్కడ పరిస్థితిని చక్కదిద్దనున్నారు. ఈ లోగా సంఘటనకు కారణాలు, ఇతర అంశాలపై పార్టీ కో-ఆర్డినేటర్ శ్రీనివాస్ నివేదిక సిద్ధం చేయాని ఆదేశించారు. ఆ నివేదిక ఆధారంగానే పార్టీకి సంబంధించిన వ్యక్తులు ఈ ఘటనలో పాలొన్నట్టు తెలిస్తే మాత్రం వారిపై తీవ్ర చర్యలు ఉంటాయన్న హెచ్చరికలు పంపించారు. తప్పు చేసిన ఎంతటి వారైనా ఉపేక్షించది లేదని పార్టీ ప్రధాన కార్యదర్శి కె.నాగబాబు ఇప్పటికే హెచ్చరించారు. అధినేత పవన్ కల్యాణ్ వచ్చిన తర్వాత ఘటనపై తుదినిర్ణయం తీసుకోనున్నారు.

ఘటనపై వివరాలు సేకరిస్తున్నాం: నాగబాబు

వన్నెపూడిలో పిఠాపురం మాజీ ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్వీఎస్ఎన్ వర్మపై జరిగిన దాడి, తదనంతర పరిణామాలు పార్టీ దృష్టికి వచ్చాయని, దీనిపై పూర్తి వివరాలు సేకరిస్తున్నామని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కె.నాగబాబు ఆదివారం తెలిపారు. పార్టీకి సంబంధించిన వ్యక్తులు ఇందులో పాల్గొంటే కఠిన చర్యలు తీసుకుంటామని, తప్పుచేసిన వారిని ఎవ్వరినీ ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. తాటిపర్తి గ్రామంలో జరిగిన సంఘటన గురించి తమకు సమాచారం ఉందని, పిఠాపురం కో-ఆర్డినేటర్ మర్రెడ్డి శ్రీనివాస్ నేతృత్వంలో స్థానిక నేతలతో చర్చించి దీనిపై ఒక నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. జనసైనికులందరూ సంయమనం పాటించాలని కోరారు. సాధ్యమైనంత వరకూ తాను కూడా నియోజకవర్గంలోనే అందుబాటులో ఉంటానని, సమస్యలు ఏమైనా ఉంటే కూర్చొని పరిష్కరించుకుందామని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

ప్రజలు టీడీపీ మేనిఫెస్టోను నమ్మారు

- మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం

తిరుమల, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): ప్రజలు టీడీపీ మేనిఫెస్టోను నమ్మి ఓటు వేశారని, దీనిపై చర్చ ఎందుకని అసెంబ్లీ మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమని వ్యాఖ్యానించారు. తిరుమల శ్రీవారిని ఆదివారం దర్శించుకున్న ఆయన ఆలయం ముందు మీడియాతో మాట్లాడారు. వైసీపీ ఓడిపోవడంపై స్పందిస్తూ 'ఇది ప్రజాతీర్పు అన్నారు. ఆ తీర్పుకు శిరసా వహించాల్సిందే. సీన్ ఈజ్ ఓవర్ అన్నారు. 40 శాతం ఓట్లు వచ్చాయని ఇప్పటికే జగన్మోహన్‌రెడ్డి తెలిపారని, అక్కడినుంచి నిలబడి వడివడిగా అడుగులు వేస్తూ ముందుకు సాగుతామని చెప్పారు. ఇదే తమ ప్రధాన అజెండా అని చెప్పారు.

చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి గిరిజనులంతా తరలిరావాలి: ధారునాయక్

అమరావతి,జూన్9 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 12న ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడి ప్రమాణస్వీకార కార్యక్రమానికి గిరిజనులంతా పెద్ద సంఖ్యలో తరలిరావాలని టీడీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం ధారునాయక్ ఆదివారం ఓ ప్రకటనలో కోరారు. ఘనవిజయం సాధించిన కూటమి తరఫున ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చరిత్రలోనే సువర్ణ అక్షరాలతో లిఖించే దినంగా మిగిలిపోతుందని పేర్కొన్నారు. 16గిరిజన సంక్షేమ పథకాలను రద్దు చేసిన జగన్ సర్కార్‌పై తిరుగుబాటు బావుటా ఎగురవేసి, రాష్ట్రంలో కూటమి అభ్యర్థులకు మద్దతు తెలిపిన గిరిజనులందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. గత ప్రభుత్వంలో గిరిజనులు ఎదుర్కొన్న ఇబ్బందులు, సమస్యల పరిష్కారానికి చంద్రబాబు ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు.

వీసీలు స్వచ్ఛందంగా తప్పుకోవాలి: ఏఎస్ రామకృష్ణ

అమరావతి,జూన్9 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వంలో నియమితులైన విశ్వవిద్యాలయాల ఉపకులపతులందరూ వెంటనే రాజీనామా చేయాలని మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం బలవంతంగా తొలగించక ముందే స్వచ్ఛందంగా తప్పు కోవాలని సూచించారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఓ ప్రకటన చేస్తూ, ముఖ్యంగా ఆంధ్రావర్సిటీ వీసీ ప్రసాదరెడ్డి, నాగార్జున వర్సిటీ వీసీ రాజశేఖర్ వైసీపీ ప్రత్యక్ష రాజకీయాల్లో పాల్గొన్నారు. వర్సిటీల్లో పేద విద్యార్థులకు ఉన్నత విద్య అందించడంపై దృష్టి పెట్టకుండా, వర్సిటీలను వైసీపీ కార్యాలయాలుగా మార్చారు. అత్యుత్సాహంతో వర్సిటీల్లో వైఎస్సార్ విగ్రహాలను సైతం ఏర్పాటు చేశారు. వైసీపీ ఘోరంగా ఓడిపోయి, కూటమి ఘన విజయంతో అధికారం చేపడుతున్నా, ఇంకా ఏ ముఖం పెట్టుకుని, వీసీ పదవుల్లో కొనసాగుతారని మండిపడ్డారు.

బాబు పాలనలో ఏపీ అభివృద్ధి చెందాలి

- కాబోయే సీఎంకు నవీన్ పట్నాయక్ అభినందనలు

భువనేశ్వర్, జూన్ 9: టీడీపీ అధ్యక్షుడు, కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో కొత్త పుంతలు తొక్కాలని బీజేడీ చీఫ్, ఒడిసా ఆపద్ధర్మ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ ఆకాంక్షించారు. సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ ఘనవిజయం సాధించినందుకు చంద్రబాబును అభినందించారు. చంద్రబాబుతో మాట్లాడి అభినందనలు తెలియజేశానని ఆదివారం ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు. తన రాజకీయ జీవితంలో చంద్రబాబుతో సుదీర్ఘ అనుబంధం ఉందని నవీన్ పట్నాయక్ పేర్కొన్నారు. ఏపీ ఎన్నికల్లో టీడీపీ కూటమి ఘనవిజయం సాధించగా, వైసీపీ చిత్తుచిత్తుగా ఓడిపోయిన సంగతి తెలిసిందే.

హైవేపై ఒరిగిన విద్యుత్ స్తంభాలు

- బెంబేలెత్తిన వాహనదారులు.. కాంట్రాక్టర్ కక్కుర్తే కారణం
- కత్తిపూడి- ఒంగోలు హైవేపై తప్పిన పెను ప్రమాదం



గుడివాడ, జూన్ 9: కాంట్రాక్టర్ కక్కుర్తి ఫలితంగా ఏకంగా జాతీయ రహదారి పైనే విద్యుత్ స్తంభాలు ఒరిగిపోయాయి. కత్తిపూడి-ఒంగోలు జాతీయ రహదారిపై ఒక్కసారిగా స్తంభాలు వంగిపోవడంతో వాహనదారులు బెంబెలెత్తిపోయారు. గుడివాడ మండలం రామనపూడి గ్రామం వద్ద జాతీయ రహదారి నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఆదివారం సుమారు 11.30 గంటలకు ఒక్కొక్కటిగా 7 స్తంభాలు నెలకొరిగాయి. అయితే ఆ సమయంలో వాహనాలేవీ రాకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఒరిగిన స్తంభాలు దాదాపుగా రహదారికి సగానికి పైగా ఆక్రమించడంతో ప్రమాదకరంగా మారాయి. కాగా, విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపించింది. విద్యుత్ అధికారులు తీరిగ్గా సాయంత్రం 5 గంటలకు ఘటనా స్థలానికి చేరుకుని విద్యుత్ సరఫరాను నిలిపివేసి వైర్లను కత్తించారు. స్తంభాలను యథావిధిగా వదిలేశారు. కనీసం అక్కడ హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేయలేదు. దాదాపు ఐదున్నర గంటలపాటు ప్రజలు ఆ ప్రాంతంలో బిక్కుబిక్కు మంటూ గడిపారు. ఇక, ఈ స్తంభాలను వైసీపీ ప్రభుత్వం హయాంలో కాంట్రాక్టర్ నాసి రకంగా వేశారు. స్తంభాలు నిలబెట్టే క్రమంలో సరైన ఫౌండేషన్ వేయలేదు. కక్కుర్తిగా పనులు చేపట్టడంతో అవి ఒరిగిపోయాయి. కాంట్రాక్టర్ వైసీపీ ముఖ్య అనుచరుడు కావడంతో అధికారులు నోరుమెదపలేకపోయారన్న ప్రచారం సాగుతోంది.



గేట్లకు రోప్ లేకుండా ఉన్న గాజులదిన్నె ప్రాజెక్టు



అసంపూర్తిగా జీడీపీ ఆనకట్ట బలోపేతం పనులు

'గాజులదిన్నె'కు గండం!

- గేట్లు పెట్టారు.. రోప్ కనెక్షన్లు మరిచారు
- వరద పోటెత్తితే గేట్లు తెరిచే అవకాశమే లేదు
- 30 కోట్ల బిల్లులు రాక చేతులెత్తేసిన కాంట్రాక్టరు
- జగన్ ప్రభుత్వం నిర్లక్ష్యంతో పొంచి ఉన్న ముప్పు
- మరో 'అన్నమయ్య డ్యాం' కాకముందే స్పందించాలి
- సాగునీటి నిపుణులు, రైతుల వినతులు

(కర్నూలు-ఆంధ్రజ్యోతి)

రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టుల మనుగడ ప్రమాదంలో పడింది. జగన్ ప్రభుత్వ బాధ్యతారాహిత్యం కారణంగా ఇప్పటికే కడప జిల్లాలో అన్నమయ్య డ్యాం వరద ఉధృతికి కొట్టుకుపోయింది. అక్కడో ప్రాజెక్టు ఉందనే ఆనవాళ్లు కూడా లేకుండా పోయాయి. ప్రస్తుతం కర్నూలు జిల్లాలో గాజులదిన్నె జలాశయానికీ అలాంటి ముప్పే పొంచి ఉంది. ప్రాజెక్టు ఆధునీకరణ, మరమ్మతుల్లో భాగంగా కొత్త గేట్లు బిగించారు. అయితే వాటి నిర్వహణకు వీలుగా రోప్స్, లైనాప్ ప్లేట్లు వంటివి ఏర్పాటు చేయలేదు. డ్యాం ఎగువన వర్షాలు పడుతున్నాయి. వరద పోటెత్తితే గేట్లు ఎత్తే అవకాశం లేకపోవడంతో ప్రాజెక్టుకు ప్రమాదం తప్పదని సాగునీటి నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చేసిన పనులకు జగన్ ప్రభుత్వంలో రూ.30 కోట్లు బిల్లులు చెల్లించకపోవడంతో ఆరు నెలలు క్రితమే కాంట్రాక్టరు చేతులెత్తేశారు. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించకపోతే గాజులదిన్నె కూడా అన్నమయ్య ప్రాజెక్టు తరహాలో ఆనవాళ్లు కోల్పోయే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. రాయలసీమ జిల్లాల్లోని ప్రధాన సాగునీటి ప్రాజెక్టుల్లో కర్నూలు జిల్లా గాజులదిన్నె (దామోదరం సంజీవయ్య సాగర్) ప్రాజెక్టు ఒకటి. కర్నూలు జిల్లా గోనేగండ్ల, కోడుమూరు, కృష్ణగిరి, దేవనకొండ, డోన్ మండలాల్లోని పలు గ్రామాల్లో రబీ పంటలకు 24,372 ఎకరాలకు సాగునీరు, కర్నూలు నగరం, కృష్ణగిరి, డోన్ పట్టణాలతో పాటుగా 125 గ్రామాలకు తాగునీరు ఈ ప్రాజెక్టు ద్వారానే అందుతోంది. బండగట్టు రక్షిత మంచినీటి పథకం ద్వారా పత్తికొండ, ఆలూరు నియోజకవర్గాల్లో 80 గ్రామాలకు పైగా తాగునీరు అందించాల్సి ఉంది. గత టీడీపీ ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు తాగునీటి అవసరాల కోసం హంద్రీనీవా కాలువ నుంచి 3 టీఎంసీల నీటిని కేటాయించారు. దీంతో జలాశయం సామర్థ్యం 7.5 టీఎంసీలకు పెంచాలనే లక్ష్యంగా రూ.108 కోట్లతో ప్రతిపాదనలు పంపారు. అయితే ఆ తర్వాత జగన్ ముఖ్యమంత్రిగా వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. టీడీపీ ప్రభుత్వం ప్రతిపాదనలు సవరించి 5.5 టీఎంసీల సామర్థ్యానికి పెంచుతూ రూ.37 కోట్లతో ఆనకట్ట బలోపేతం, ఎత్తు పెంచడం వంటి పనులు చేపట్టారు. మరో రూ.12కోట్లతో కొత్త గేట్ల ఏర్పాటు పనులు చేపట్టారు. ఈ పనులను బీఎస్‌వీ కన్‌స్ట్రక్షన్, శ్రీశ్రీ విఘ్నేశ్వర కన్‌స్ట్రక్షన్ సంస్థలు దక్కించుకోగా.. విజయవాడకు చెందిన కాంట్రాక్టరు కోటిరెడ్డి సబ్ కాంట్రాక్టు తీసుకుని 2022 ఏప్రిల్ 26న పనులు చేపట్టారు.



ప్రాజెక్టుకు కొత్తగా ఏర్పాటు చేసిన గేట్లు

భారీ వరదొస్తే తిప్పలే

గాజులదిన్నె ప్రాజెక్టు ఆరు గేట్ల డిశ్చార్జ్ కెపాసిటీ (వరద విడుదల సామర్థ్యం) 80 వేల క్యూసెక్కులు. ఈ గేట్లకు దశాబ్దాలుగా మరమ్మతులు చేయకపోవడంతో తుప్పుపట్టాయి. నిర్వహణ కష్టంగా మారింది. కొత్త గేట్ల ఏర్పాటులో భాగంగా 2023 సెప్టెంబరులోనే ఫ్యాబ్రికేషన్ (తయారీ), ఎరక్షన్ (పాతవాటి స్థానంలో కొత్త గేట్లు అమర్చడం) వంటి పనులు పూర్తి చేశారు. వాటిని కిందకు, పైకి ఎత్తేందుకు(లిఫ్ట్) వీలుగా రోప్ కనెక్షన్లు, లైనాప్‌ప్లేట్స్ వంటి కీలకమైన పనులు చేయాల్సి ఉంది. చిన్న పనులే అయినా గేట్ల నిర్వహణలో ఇవే కీలకం. ఆనకట్ట బలోపేతం, గేట్ల ఏర్పాటు పనులకు దాదాపు రూ.30 కోట్ల మేర బిల్లుల చెల్లింపునకు జగన్ ప్రభుత్వం నిధులు ఇవ్వకపోవడంతో పనులు చేయలేనంటూ కాంట్రాక్టరు చేతులెత్తేశారు. ఖరీఫ్ సీజన్ మొదలైంది. రుతుపవనాలు ఆశాజనకంగా ఉండటంతో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదవుతుందని అంచనా వేస్తున్నారు. కర్నూలు జిల్లాలో జూన్ నెలలో సాధారణ వర్షపాతం 77.7 మి.మీ. కాగా ఆదివారం (9వ తేదీ) నాటికే 97.9 మి.మీ. కురిసింది. 3శాతం అధిక వర్షపాతం నమోదైంది. జలాశయం ఎగువన పత్తికొండ మండలంలో 89.9 మి.మీ.కు గానూ 154.6 మి.మీ. (72% అధికం), ఆలూరు ప్రాంతంలో 77.5 మి.మీ.కు గానూ 108.2 మి.మీ.(40% అధికం), మద్దికెర మండలంలో 70.2 మి.మీ.కు గానూ 77.4 మిల్లీమీటర్లు (10% అధికం) వర్షం పడింది. రాయలసీమలో భారీ వర్షాలు కురిసే ఆకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. అదే జరిగితే డ్యాంకు ప్రమాదం వాటిల్లే ప్రమాదం పొంచి ఉంది. ఎఫ్ఆర్ఎల్ లెవల్ దాటి వరద పోటెత్తితే గేట్లు ఎత్తాల్సి వస్తుంది. కొత్తగేట్లకు రోప్స్, లైనాప్ ప్లేట్ల పనులు చేయకపోవడంతో ఆనకట్టకు గండి కొట్టకపోతే కొట్టుకుపోయే ప్రమాదం లేకపోలేదు. కడప జిల్లాలో 2022 నవంబరులో అధిక వరద అన్నమయ్య ప్రాజెక్టుకు పోటెత్తడంతో ఒక గేటు రోప్ తెగిపోయి అడ్డంగా ఇరుక్కుపోవడంతో పైకి ఎత్తలేని పరిస్థితి. సామర్థ్యానికి మించి వరద రావడంతో అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయింది. ఈ ఘటనలో 40 మంది ప్రాణాలు కోల్పోవడంతో పాటు పలు గ్రామాలు తుడిచిపెట్టుకుపోయాయి. అలాంటి పరిస్థితులు రాకముందే గాజులదిన్నె ప్రాజెక్టు గేట్ల మరమ్మతులు పూర్తిచేసి నిర్వహణకు అనుకూలంగా రోప్స్, లైనాప్ ప్లేట్లు ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.

తక్షణమే మరమ్మతులు చేపడతాం

గాజులదిన్నె ప్రాజెక్టుకు కొత్త గేట్లు ఏర్పాటు చేశాం. రోప్స్, లైనాప్ ప్లేట్లు ఏర్పాటు వంటి పనులు చేపట్టాల్సి ఉంది. భారీ వరదలు వస్తే ఆనకట్టకు ప్రమాదం ఉన్న మాట నిజమే. కాంట్రాక్టరుపై ఒత్తిడి తెచ్చి తక్షణమే మిగిలిన పనులు చేయిస్తాం. ప్రాజెక్టుకు నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు తీసుకుంటాం.

- కబీర్‌బాషా, సీఈ, ఇరిగేషన్ ప్రాజెక్టులు, కర్నూలు



వైసీపీ ఎమ్మెల్యేల సగటు ఆస్తి 99 కోట్లు

- అసెంబ్లీలో 79% మంది నేరచరితులే
- 138 మందిపై క్రిమినల్ కేసులు: ఏడీఆర్

న్యూఢిల్లీ, జూన్ 9(ఆంధ్రజ్యోతి): తాజాగా ఏపీ అసెంబ్లీకి ఎన్నికైన ఎమ్మెల్యేలలో 138 (79%) మందిపై క్రిమినల్ కేసులున్నాయి. వీరిలో 98 మందిపై సీరియస్ క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. మొత్తం ఎమ్మెల్యేల్లో 162 మంది సంపన్నులు. అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన 174 మంది అఫిడవిట్లను విశ్లేషించిన ఏడీఆర్ శనివారం ఓ నివేదిక విడుదల చేసింది. టీడీపీ తరఫున పుట్టపర్తి ఎమ్మెల్యేగా గెలిచిన పల్లె సింధూర రెడ్డి అఫిడవిట్‌ను విశ్లేషించలేదు. 2019లో ఎమ్మెల్యేలుగా గెలిచినవారిలో 96 (55%) మందిపై క్రిమినల్ కేసులుండగా ఈసారి వారి సంఖ్య మరింత పెరిగింది. ముగ్గురిపై హత్య, 32మందిపై హత్యయత్నం కేసులు నమోదయ్యాయని నివేదిక పేర్కొంది. 22మందిపై మహిళలపై దాడులకు పాల్పడిన కేసులు ఉండగా, ఒక ఎమ్మెల్యేపై అత్యాచారం కేసు నమోదైంది. పార్టీలవారీగా చూస్తే టీడీపీ తరఫున గెలిచిన 134మంది ఎమ్మెల్యేలలో 115 మంది, బీజేపీ టికెట్‌పై గెలిచిన 8 మంది, జనసేన తరఫున విజయం దక్కించుకున్న 10 మంది, వైసీపీ తరఫున గెలిచిన ఆరుగురిపై క్రిమినల్ కేసులున్నాయి. సీరియస్ క్రిమినల్ కేసులు నమోదైన వారిలో టీడీపీలో 82మంది, బీజేపీలో ఐదుగురు, జనసేనలో ఏడుగురు, వైసీపీలో నలుగురు ఉన్నారు.

వైసీపీ ఎమ్మెల్యేల ఆస్తులే ఎక్కువ

గత అసెంబ్లీ ఎన్నికలలో 163 మంది కోటీశ్వరులు గెలవగా ఈసారి 162మంది గెలిచారు. టీడీపీలో 127, జనసేనలో 18, వైసీపీలో 9, బీజేపీలో 8 మంది ఎమ్మెల్యేలు కోటీశ్వరులేనని ఏడీఆర్ తెలిపింది. ఎమ్మెల్యేల సగటు ఆస్తుల విలువ ఈసారి రూ.65.07 కోట్లు ఉండగా, గత అసెంబ్లీలో రూ.27.87 కోట్లుగా ఉంది. టీడీపీ ఎమ్మెల్యేల సగటు ఆస్తులు రూ.67.97 కోట్లు ఉండగా, వైసీపీ ఎమ్మెల్యేల సగటు ఆస్తులు రూ.99.19 కోట్లుగా ఉంది. బీజేపీ శాసనసభ్యుల సగటు ఆస్తుల విలువ రూ.34.29 కోట్లు, జనసేన ఎమ్మెల్యేల సగటు ఆస్తులు రూ.40.43 కోట్లుగా ఉంది.

- టీడీపీ అధినేత చంద్రబాబు రూ.931 కోట్ల ఆస్తితో అగ్రస్థానంలో ఉన్నారు. రెండోస్థానంలో నారాయణ రూ.824 కోట్లు, వైఎస్ జగన్ రూ.757 కోట్లతో మూడో స్థానంలో ఉన్నారు.
- మడకశిర టీడీపీ ఎమ్మెల్యే ఎం. ఎస్ రాజుకు అందరికంటే అతి తక్కువగా రూ.12 లక్షల ఆస్తి ఉంది.
- రంపచోడవరం టీడీపీ ఎమ్మెల్యే మిరియాల శిరీష రూ.19 లక్షలు, కర్నూల్ ఎమ్మెల్యే జయసూర్యకు రూ.21 లక్షల ఆస్తులున్నాయి.
- పులివెందుల ఎమ్మెల్యే వైఎస్ జగన్ కుటుంబ ఆదాయం దాదాపు రూ.73 కోట్లు ఉంది.
- విద్యార్హతల వారీగా చూస్తే.. 49 మంది ఎమ్మెల్యేలు 5 నుంచి 12వ తరగతి వరకు చదువుకున్నారు.
- 122 మంది డిగ్రీ ఆపై ఉన్నత విద్యావంతులు. ముగ్గురు డిప్లొమా చేశారు.
- వయసుల వారీగా చూస్తే.. 12 మంది 25-40 ఏళ్ల మధ్య, 118 మంది 41-60 ఏళ్ల మధ్య 43 మంది 61-80 ఏళ్ల మధ్య ఉన్నారు. ఒక ఎమ్మెల్యే వయసు 82 ఏళ్లు.

సీఐడీ ఆధీనంలో 'బేవరేజెస్'

- కార్పొరేషన్ కార్యాలయంలో సోదాలు
- ఫైళ్లు క్షుణ్ణంగా పరిశీలిస్తున్న అధికారులు

అమరావతి, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): జగన్ ప్రభుత్వంలో మద్యం విక్రయాల్లో జరిగిన అవకతవలను నిగ్గుతేల్చేందుకు సీఐడీ దూకుడు పెంచింది. రెండు రోజులుగా విజయవాడ ప్రసాదంపాడులోని ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ కార్యాలయంలో సోదాలు చేస్తోంది. బేవరేజెస్ ఎండీ కార్యాలయం మొత్తాన్ని తన ఆధీనంలోకి తీసుకుంది. జగన్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి దోపిడీయే లక్ష్యంగా ప్రభుత్వ షాపుల ద్వారా అమ్మకాలు సాగించి, కమీషన్లు కొల్లగొట్టిన వైనంపై విచారణ చేస్తోంది. ఇష్టానుసారం ధరలు పెంచేసి, కమీషన్ల రూపంలో వేల కోట్లు దండుకున్న వ్యవహారంలో ఆధారాలు సేకరించే పనిలో నిమగ్నమైంది. ఐదు అంతస్తులున్న భవనంలో మొదటి రెండు ఫ్లోర్లు ఎక్సైజ్ కార్యాలయంగా వాడుకుంటున్నారు. పై మూడంతస్తులు కార్పొరేషన్‌కు సంబంధించినవి. ఎన్నికల ఫలితాలు వెలువడిన మరుసటి రోజు మాజీ ఎండీ వాసుదేవ రెడ్డి కార్యాలయానికి వచ్చి ఫైళ్లు తీసుకెళ్లినట్లు ఫిర్యాదు అందడంతో ఈ నెల 7న హైదరాబాద్‌లోని ఆయన ఇంట్లో సీఐడీ సోదాలు చేపట్టింది. అక్కడినుంచి వచ్చిన తర్వాత బేవరేజెస్ ఎండీ కార్యాలయాన్ని సీజ్ చేసింది. బయట పోలీసుల్ని కాపలా పెట్టి సీఐడీ అధికారులు లోపల సోదాలు చేస్తున్నారు. మరో రెండు రోజుల పాటు సోదాలు కొనసాగించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. జగన్ హయాంలో ఒక బాక్సు(కేసు) లిక్కర్‌పై రూ.250, బీరు కేసుపై రూ.150 చొప్పున వసూళ్లు చేసినట్టు వచ్చిన ఆరోపణలపై విచారణ చేస్తున్నారు. ఏడాదికి నాలుగు కోట్ల కేసులకు తగ్గకుండా ఐదేళ్లలో 20 కోట్ల కేసుల మద్యం విక్రయించి వేల కోట్లు దండుకున్న అక్రమార్కులను గుర్తించే పనిలో ఉన్నారు. కమీషన్ల రూపంలో దోచుకున్న వేల కోట్లలో జగన్‌కు వాటా వెళ్లినట్టు ఆరోపణలు ఉన్నాయి. హైదరాబాద్ లోటస్‌పాండ్‌లో ఆ డబ్బు దాచి, అందులో కొంత ఎన్నికల్లో ఖర్చు చేశారని, మిగిలిన డబ్బంతా బెంగళూరుకు తరలించారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

అక్రమాలు ఇలా..

జగన్ ముఖ్యమంత్రి అయ్యాక 2019 అక్టోబరులో ప్రభుత్వ మద్యం షాపుల్ని ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా 3500 మద్యం షాపులను పూర్తిగా ప్రభుత్వ అధీనంలోకి తీసుకున్నారు. మద్యం షాపుల్లో ఏ బ్రాండ్లు అమ్మాలనేది ప్రభుత్వమే నిర్ణయించేది. లిక్కర్ కేసుపై రూ.250, బీరు కేసుపై రూ.150 కమీషన్‌గా ఇవ్వాలని మద్యం కంపెనీలకు వైసీపీ పెద్దలతో ప్రతిపాదన పెట్టించింది. ఇందుకు కంపెనీలు అంగీకరించలేదు. దీంతో... 'మీకు నష్టం జరగకుండా మద్యం ధర పెంచుతాం. ఆ పెంచిన ధరను తిరిగి కమీషన్ రూపంలో ఇవ్వండి' అనే విధానం తెచ్చారు. అందుకు కొన్ని కంపెనీలు అంగీకరించాయి. ప్రముఖ బ్రాండ్ల ఎంఎన్‌సీ కంపెనీలు మాత్రం ఒప్పుకోలేదు. దీంతో ఆయా కంపెనీల బ్రాండ్లను షాపుల్లో విక్రయించడం ఆపేశారు. 2020 జనవరి నుంచి వైసీపీ ప్రభుత్వ మద్యం షాపుల్లో జగనన్న బ్రాండ్లను విక్రయించింది. అలా అమ్మిన ప్రతి లిక్కర్ కేసు నుంచి వైసీపీ పెద్దలకు ముడుపులు అందాయి. గత ఐదేళ్లలో అమ్ముడైన లిక్కర్‌పై రూ.3600 కోట్లు, బీరుపై రూ.900 కోట్లు ప్రభుత్వం నుంచి కంపెనీలకు వెళ్లి, వైసీపీ నేతలకు చేరాయి. మొదట ఈ నగదు వసూలు వ్యవహారాన్ని హైదరాబాద్ కేంద్రంగా నడిపారు. కంపెనీలకు బిల్లులు చెల్లించిన వెంటనే వెళ్లి హైదరాబాద్‌లో కమీషన్లు ఇచ్చేవారు. ఈ క్రమంలోనే జగన్‌కు సన్నిహితంగా ఉండే ఓ ఫార్మా కంపెనీకి రూ.300కోట్లు ఇచ్చారు. ఆ కంపెనీపై ఐటీ దాడులు జరిగి మొత్తం సీజ్ చేయడంతో దుకాణాన్ని బెంగళూరుకు మార్చారని కంపెనీల ప్రతినిధులు అంటున్నారు. హైదరాబాద్‌లో ఐటీ కంపెనీ నడిపే వైసీపీ పెద్దల సన్నిహితుడు కసిరెడ్డి రాజశేఖరరెడ్డి ఈ వసూళ్లకు కేంద్రంగా వ్యవహరించారు. ఆ తర్వాత అనేక మంది వచ్చారు. సీఐడీ వీరందరికీ నోటీసులు పంపి విచారించే అవకాశం ఉంది. మద్యం బాటిళ్ల కేసులపై కమీషన్లు, ఇటు కార్పొరేషన్‌లో వసూళ్లు కలిపి మొత్తంగా 5 వేల కోట్లకు పైగానే దోపిడీ చేసినట్లు తెలుస్తోంది.

రెండు రాష్ట్రాల్లో ఎంత తేడా...

మేన్షన్ హౌస్ బ్రాందీ 180మి.లీ. క్వార్టర్ బాటిల్ కేసు (48 సీసాలు) ఏపీ బేవరేజెస్ కంపెనీల నుంచి రూ.1697కు కొనుగోలు చేసింది. తెలంగాణ ప్రభుత్వం దాన్ని రూ.1094కు తీసుకుంది. అంటే ఓ కేసు ధరలో వ్యత్యాసం రూ.603. ఈ మొత్తం తాడేపల్లి ప్యాలెస్‌కు అనధికారికంగా చేరినట్టు ఆరోపణలు ఉన్నాయి. జగన్ ప్రభుత్వం మద్యం షాపుల్లో ఒక్కో క్వార్టర్ బాటిల్‌ను రూ.220కి విక్రయించగా, తెలంగాణలో రూ.170కే అమ్మారు. ఇలా పేదలకు అధిక ధరలకు మద్యం అంటగట్టి వేల కోట్లు వెనకేసుకున్నారు.

వాసుదేవరెడ్డి నుంచి సజ్జల దాకా..

జగన్ పాలనలో మద్యం దోపిడీ తతంగం నడిపించేందుకు ఎక్సైజ్, బేవరేజెస్ కార్పొరేషన్‌లో పలువురు కీలకంగా పనిచేశారు. కమీషన్లు ఇచ్చే కంపెనీలకు మాత్రమే ఎండీ వాసుదేవరెడ్డి ఆదేశాల మేరకు ఆర్డర్లు వెళ్లేవి. తమకెందుకు ఇవ్వరని ఇతర ఉత్పత్తిదారులు ప్రశ్నిస్తే.. ఏదో మమ అనిపించేవారు. ఆ బ్రాండ్లను షాపుల్లో పెట్టి అమ్మకుండా, వాటిని ఎవరూ కొనట్లేదని వెనక్కి పంపేవారు. ఏ రోజు ఏ బ్రాండ్లు ఎక్కువ అమ్మాలన్నది సజ్జల రామకృష్ణారెడ్డి నిర్ణయించేవారు. ప్రతిరోజూ ఉదయం సజ్జల నుంచి బ్రాండ్ల చార్టు ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ సత్యప్రసాద్‌కు వెళ్లేది. ఆయన దాన్ని మద్యం డిపో మేనేజర్లు, షాపుల్లో సేల్స్‌మెన్‌కు పంపేవారు. దాని ప్రకారం మద్యం విక్రయించేవారు. మద్యం కంపెనీలకు బకాయిల విడుదల వ్యవహారాలను కార్పొరేషన్‌లో పదవీ విరమణ చేసిన వేణుగోపాల్ చూసేవారు. ప్రతి బిల్లులో 20శాతం కమీషన్ తీసుకుని బకాయిలు విడుదల చేసేవారు. మరో రిటైర్డ్ అధికారి శ్రీనివాసరెడ్డి 3నెలలుగా స్టాకు అమ్ముడుపోలేదనే కారణాన్ని చూపి ఎడాపెడా కంపెనీల నుంచి గ్రౌండింగ్ చార్జీలు వసూలు చేశారు.



జిమ్‌కు తిరిగి ఎన్టీఆర్ పేరు ఏర్పాటు చేసిన బ్రాహ్మణ చైతన్య వేదిక అధ్యక్షుడు సిరిపురపు శ్రీధర్, సాయి తదితరులు

మళ్లీ 'ఎన్టీఆర్ జిమ్'గా..

- గుంటూరు ఎన్టీఆర్ స్టేడియంలో వైసీపీ శిలాఫలకాల ధ్వంసం
- వందలాదిగా పాల్గొన్న వాకింగ్ ట్రాక్ సభ్యులు, ఎన్టీఆర్ అభిమానులు
- 'ఎన్టీఆర్'ని టచ్ చేస్తే తీవ్ర పరిణామాలు: బ్రాహ్మణ చైతన్య వేదిక

గుంటూరు, జూన్ 9: గుంటూరు నగరంలోని ఎన్టీఆర్ స్టేడియం, ఎన్టీఆర్ జిమ్ పేర్లను మార్చేందుకు గత వైసీపీ పాలకులు చేసిన కుట్రలను బ్రాహ్మణ చైతన్య వేదిక భగ్నం చేసింది. ఆ మేరకు స్టేడియంలో ఏర్పాటు చేసిన శిలాఫలకాలను బ్రాహ్మణ చైతన్య వేదిక ఆధ్వర్యంలో ఎన్టీఆర్ అభిమానులు ఆదివారం ధ్వంసం చేశారు. స్టేడియంలోని జిమ్ నూతన భవనంపై 'ఎన్టీఆర్ జిమ్' అంటూ భారీ అక్షరాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు సిరిపురపు శ్రీధర్‌శర్మ మాట్లాడుతూ ఎవరైనా అన్న ఎన్టీఆర్ పేరును టచ్ చేయాలని చూస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. టీడీపీ ప్రభుత్వంలో నిర్మించిన ఎన్టీఆర్ స్టేడియంను వైఎస్సార్ స్టేడియంగా పేరు మార్చేందుకు వైసీపీ ప్రజాప్రతినిధులతో అధికారులు కుట్రపన్నారన్నారు. అందుకోసమే స్టేడియంలో నూతన భవన నిర్మాణం చేపట్టి వైఎస్సార్ జిమ్‌గా పేరు పెట్టేందుకు శిలాఫలకం ఏర్పాటు చేశారని మండిపడ్డారు. దీనిపై తాము హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశామని, అయినా.. మున్సిపల్ అధికారులు, వైసీపీ ప్రజాప్రతినిధులతో కుమ్మక్కై నిర్మాణ పనులు ఆపకుండా అక్రమంగా కొనసాగించారని విమర్శించారు. హైకోర్టులో పిల్ పెండింగ్‌లో ఉన్నా, ఎన్నికల కోడ్ ఉన్నా అప్పటి మంత్రి విడదల రజిని, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, మేయర్ కావటి మనోహర్‌నాయుడు, మున్సిపల్ కమిషనర్ కీర్తి చేకూరి తదితరులు వైఎస్సార్ పేరుతో శిలాఫలకాలు ప్రారంభించేసి ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారన్నారు. దీనిపైనా తాను హైకోర్టులో మరో పిల్ వేయగా వైసీపీ ప్రజా ప్రతినిధులు బెదిరింపులకు పాల్పడ్డారన్నారు. భవన నిర్మాణానికి మున్సిపల్ కార్పొరేషన్ నిధులు రూ.49 లక్షలు కేటాయించినట్లుగా చూపి ప్రజాధనాన్ని నొక్కేశారని, నూతన ప్రభుత్వం తక్షణమే ఆడిట్ జరిపించి ఆ డబ్బును రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర అర్చక సేవా సంఘం ప్రధాన కార్యదర్శి జంధ్యాల రామలింగేశ్వర శాస్త్రి, తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు రావిపాటి సాయికృష్ణ, వాకింగ్ ట్రాక్ సభ్యులు, ఎన్టీఆర్ అభిమానులు వందలాదిగా పాల్గొన్నారు.

బెట్టింగులే బలిగొన్నాయా?!



వేణుగోపాల్‌రెడ్డి

- అనుమానాస్పద స్థితిలో వైసీపీ నాయకుడి మృతి
- ఎన్నికల ఫలితాల రోజు నుంచి అజ్ఞాతంలోనే..

నూజివీడు టౌన్, జూన్ 9: ఏలూరు జిల్లా నూజివీడు మండలం తూర్పుదిగవల్లి వైసీపీ నాయకుడు జగ్గవరపు వేణుగోపాలరెడ్డి ఆదివారం అనుమానాస్పద స్థితిలో తన మామిడి తోటలోని షెడ్డు వద్ద మృతి చెందారు. తూర్పు దిగవల్లి గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి భర్త అయిన వేణుగోపాల్‌రెడ్డి ఇటీవల సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పార్టీల గెలుపు, ఓటములపై పలు బెట్టింగ్‌లకు మధ్యవర్తిగా వ్యవహరించినట్టు సమాచారం. దాంతో పాటు తాను సైతం భారీగా బెట్టింగులు కాసి డబ్బు కోల్పోయినట్టు చెప్పుకొంటున్నారు. దాదాపు 30 కోట్ల రూపాయల వరకు ఎన్నికల బెట్టింగుల్లో మధ్యవర్తిగా లేదా ప్రత్యక్ష సంబంధాలు కలిగి ఉన్నట్టు తెలుస్తోంది. ఎన్నికల ఫలితాల రోజు నుంచి వేణుగోపాల్‌రెడ్డి కుటుంబ సభ్యులు కనిపించలేదు. ఈ క్రమంలో రెండురోజుల క్రితం పలువురు పందెం రాయుళ్ల వేణుగోపాల్‌రెడ్డి ఇంటిపై దాడి చేసినట్టు సమాచారం. ఈ క్రమంలోనే ఆదివారం తెల్లవారుజామున అతడు తన మామిడి తోటలోని షెడ్డు వద్ద అనుమానాస్పదస్థితిలో మృతి చెంది ఉండగా స్థానికులు గమనించి నూజివీడు రూరల్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతుడి శరీరంపై గాయాలు ఉండడంతో గ్రామస్థులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మృతదేహాన్ని పోలీసులు నూజివీడు ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఘటనా స్థలంలో ఆధారాలను సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు నూజివీడు రూరల్ ఎస్ఐ మల్లికార్జునరెడ్డి తెలిపారు.

బలమైన ప్రతిపక్షంతోనే ఆరోగ్యకర ప్రజాస్వామ్యం!

- వచ్చే ఐదేళ్లు కేంద్రంలో మంచి పాలన: రజనీకాంత్
- చంద్రబాబు ఆహ్వానిస్తే ప్రమాణస్వీకారానికి వెళతానని వెల్లడి



చెన్నై, జూన్ 9(ఆంధ్రజ్యోతి): పార్లమెంటులో బలమైన ప్రతిపక్షాన్ని ప్రజలు ఎన్నుకొన్నారని, ఇది ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యానికి సంకేతమని తమిళ సూపర్‌స్టార్ రజనీకాంత్ వ్యాఖ్యానించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆదివారం ఢిల్లీకి బయలుదేరిన ఆయన చెన్నై విమానాశ్రయంలో విలేకరులతో మాట్లాడారు. వచ్చే ఐదేళ్లు కేంద్రంలో ఎలాంటి పాలన ఉంటుందని భావిస్తున్నారని విలేకరులు ప్రశ్నించగా, మంచి పాలన ఉంటుందని భావిస్తున్నట్టు చెప్పారు. దేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ తర్వాత వరుసగా మూడోసారి ప్రధానిగా ఎన్నికైన ఘనతను మోదీ సాధించారని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయనున్న కార్యక్రమానికి తనను ఆహ్వానిస్తే తప్పకుండా హాజరవుతానని రజనీకాంత్ తెలిపారు.

పెళ్లి తరువాత చాలామంది మహిళలు ఇళ్లకే పరిమితమై పోతారు. **జ్యోతి శ్రీవాస్తవ** పరిస్థితీ అదే. ఇంజనీరింగ్ చదివి... రాకెట్లు డిజైన్ చేసిన ఆమె కెరీర్... వివాహం అయ్యాక అమాంతం ఆగిపోయింది. కానీ బిడ్డ పుట్టాక... ఆమె ఆలోచనే మారిపోయింది. ఒక తల్లిగా గడించిన అనుభవాన్ని... ఫుడ్ బ్రాండ్‌గా మార్చి... పారిశ్రామికవేత్తగా సరికొత్త అధ్యాయాన్ని ప్రారంభించారు. నేడు ఎందరో తల్లులకు అవగాహన కల్పిస్తున్నారు.



ఆ తల్లులకు వందనం

"అశోక విశ్వవిద్యాలయం ప్రచురించిన ఒక నివేదిక ప్రకారం... 73 శాతం మంది భారతీయ మహిళలు మొదటి బిడ్డ పుట్టాక ఉద్యోగం వదిలేస్తున్నారట. ఆ నివేదిక చదివాక ఆశ్చర్యం అనిపించింది. ఇల్లు, పిల్లలు, బాధ్యతలంటూ ఆడవారు తమ కెరీర్ గురించి ఆలోచించడంలేదు. వెనక్కి తిరిగి చూసుకొంటే... నా పరిస్థితీ అదే. మా స్వస్థలం ఉత్తరప్రదేశ్‌లోని మీరట్. కెమికల్ ఇంజనీరింగ్‌లో ఎంటెక్ చేశాను. వెంటనే ఉద్యోగం వచ్చింది. వృత్తిలో భాగంగా భారత సైన్యం కోసం రాకెట్లు డిజైనింగ్ చేశాను. అది నాకు ఎంతో ఇష్టమైన కొలువు. దాని కోసం నానోటెక్నాలజీ, రాకెట్ ప్రొపెల్లెంట్స్‌లో స్పెషలైజేషన్ చేశాను. అయితే అక్కడ విపరీతమైన పని. క్షణం తీరిక దొరికేది కాదు. జీతం మాత్రం చాలా తక్కువ. పనికి... జీతానికి పొంతన లేదు. దాంతో రెండున్నరేళ్ల తరువాత, అంటే 2018లో ఉద్యోగం వదిలేశాను. అనంతరం ఫ్రీలాన్సర్‌గా కొన్ని వాయుసేన ప్రాజెక్ట్స్‌కు పని చేశాను. ఎందుకో అది కూడా నాకు సంతృప్తినివ్వలేదు. అదే సమయంలో నాకు పెళ్లయింది. కొన్నాళ్లు ప్రాజెక్ట్స్ కొనసాగించాను.

అనుభవం నుంచి...

ఏడాది తరువాత నేను గర్భవతిని అయ్యాను. అప్పుడు మొదలయ్యాయి నా కష్టాలు. పుట్టబోయే బిడ్డ కోసమే కాదు... నా గురించి కూడా నేను శ్రద్ధ తీసుకోవాలి కదా. అందుకే ప్రాజెక్ట్స్ అన్నీ పక్కన పెట్టేశాను. బాబు పుట్టాడు. తల్లి పాలు పట్టే విషయంలో సమస్యలు ఎదురయ్యాయి. ఆ తరువాత వాడికి అందించే ఆహారం విషయంలోనూ అయోమయం. ఒక తల్లిగా పిల్లాడికి బలవర్ధకమైన ఆహారం ఇవ్వాలనేది నా తపన. చిరుధాన్యాల్లో అయితే పోషకాలు పుష్కలంగా ఉంటాయని, కొన్ని రోగాలను నయం చేసే శక్తి కూడా వాటిల్లో ఉందని అర్థమైంది. తల్లి పాలలోని గుణాలు ఇందులోనూ ఉన్నాయి. మిల్లెట్స్ పిల్లల ఎదుగుదలను గణనీయంగా పెంచుతాయని పలు నివేదికలు పేర్కొన్నాయి. వీటన్నటి నేపథ్యంలో దీనిపై మరింత లోతుగా అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని పించింది.

ప్రత్యేక కోర్సులు చదివి...

బిడ్డ పోషణకు సంబంధించి పూర్తి అవగాహన కావాలి. అందు కోసం యునిసెఫ్ 'ఐవైసీఎఫ్' (ఇన్‌ఫ్యాంట్ అండ్ యంగ్ చైల్డ్ ఫీడింగ్) కోర్సు చదివాను. దాంతోపాటే 'చైల్డ్ అండ్ మెటర్నల్ న్యూట్రిషన్' సర్టిఫికెట్ కోర్సు పూర్తి చేశాను. ఆ తరువాత నాలాంటి తల్లులకు పిల్లల ఆరోగ్యం, పోషకాహారం గురించి అవగాహన కల్పించేందుకు ఇన్‌స్టాగ్రామ్‌లో 'లిటిల్ చెర్రీ మామ్' పేరుతో పేజీ ఒకటి తెరిచాను. కెమికల్ ఇంజనీరింగ్ చదివిన నాకు ఫుడ్ ప్రాసెసింగ్ మీద అవగాహన ఉంది. భారీ ప్రాజెక్టులకు పని చేసిన అనుభవం ఉంది. అందుకే ఎవరో తెలిసీ తెలియక అన్న మాటలు నేను పట్టించుకోలేదు. నేను అందించే సమాచారం కొందరు చంటి బిడ్డల తల్లులకైనా చేరితే చాలనుకున్నాను.

ఆరంభంలో కొందరు నన్ను ఎగతాళి చేశారు. హేళనగా మాట్లాడారు. 'ఈమెకేం తెలుసు' అన్నట్టు కొందరు బంధువుల, స్నేహితులు నా మీద జోక్‌లు వేశారు. 'నాడు మంచి ఉద్యోగం వదిలి తప్పు చేశావు' అన్నారు. అవేవీ పట్టించుకోలేదు.



మా అబ్బాయి పేరుతో...

పసి పిల్లల ఎదుగుదలకు సంబంధించి ఆయుర్వేదంలో పేర్కొన్న వివిధ రకాల మూలికల గురించి కూడా చదివాను. వాటి ఔషధ గుణాలకు సంబంధించిన సమాచారం సేకరించి పెట్టుకున్నా. వీటన్నిటినీ క్రోడీకరించి, మిల్లెట్స్‌తో రోజుకు మూడు రకాల వంటలు ప్రయత్నించాను. పోషక విలువలే కాదు, రుచి కూడా ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నా. ఎందుకంటే రుచికరంగా లేకపోతే పిల్లలు ముట్టుకోరు. అలా కొన్ని రెసిపీలు సిద్ధమయ్యాక మా అబ్బాయి పేరుతో చిరుధాన్యాల ఆధారిత 'లిటిల్ చెర్రీ ఫుడ్స్' కంపెనీ ప్రారంభించాను. చిన్నారులకు నాణ్యమైన, పోషక విలువలు ఉన్న, తాజా ఆహారం అందించాలనే లక్ష్యంతో దీన్ని నెలకొల్పాను.

సవాళ్లు ఎదురైనా...

ఒకానొక దశలో ఇక నా వృత్తిగత జీవితం ముగిసిపోయిందని అనుకున్నా. ఆ సమయంలోనే ఇన్‌స్టాలో నేను పెట్టిన పోస్ట్‌లకు క్రమంగా వీక్షకులు పెరిగారు. కొద్ది రోజుల్లోనే ఫాలోవర్స్ సంఖ్య లక్ష దాటింది. అది నాకు నూతనోత్తేజాన్ని ఇచ్చింది. ఆ ఉత్సాహంతోనే కంపెనీ పెట్టాలనే నిర్ణయానికి వచ్చాను. అయితే దానికి డబ్బు ఎక్కడి నుంచి తేవాలి? అది పెద్ద సమస్యగా మారింది. అలాంటి క్లిష్ట పరిస్థితుల్లో మావారు నాకు అండగా నిలిచారు. కొంతవరకు ఆర్థిక వనరులు సమకూర్చారు. మిగిలిన పెట్టుబడి కోసం నేను ఆన్‌లైన్‌లో వర్క్‌షాప్స్ నిర్వహించాను. కానీ ఇంకా లోటు. దాంతో బ్యాంకు లోను తీసుకొని వ్యాపారం మొదలుపెట్టాను. సామాజిక మాధ్యమాల ద్వారా వివిధ ప్రాంతాల్లోని నవజాత శిశువుల తల్లులకు చేరువయ్యే ప్రయత్నం చేశాను. తొలి విడత ఉత్పత్తులు మార్కెట్‌లోకి విడుదల చేసే నాటికి మావద్ద యాభై వేల పైచిలుకు తల్లులతో కూడిన అతిపెద్ద సమూహం ఒకటి ఏర్పడింది. ఆ తరువాత నా పని సులువైంది. కష్టానికి ఫలితం దక్కింది. ఏడాది తిరక్కుండానే మా బేబీ ఫుడ్స్‌కు మార్కెట్‌లో మంచి ఆదరణ లభించింది. ఇప్పుడు మా టర్నోవర్ కోటి రూపాయలు దాటింది. నేటికీ మిల్లెట్ ఫుడ్ మీద అవగాహన కల్పిస్తున్నాను. వర్క్‌షాప్‌లు నిర్వహిస్తున్నాను. సంపాదన, సంతృప్తి... రెండూ దక్కుతున్నాయి. ఇదంతా అంతమంది తల్లులు నాపై ఉంచిన నమ్మకం. ఆ తల్లులందరికీ నా వందనం."

మార్పు యోధులు...

వారియర్స్ వితవుట్ ఎ కాజ్...

పేదలకు, అణగారిన వర్గాలకు ఏదైనా మేలు చేద్దామనే తపనతో నలుగురు కాలేజీ అమ్మాయిలు ఏర్పాటు చేసిన ఈ ఎన్జీవో.. ఇప్పుడు మూడువందల మందికి పైగా వాలంటీర్లతో... దేశంలోని వివిధ నగరాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోంది. స్పందించే మనసుంటే... సాయం చెయ్యడానికి వయసుతో, ఆర్థిక స్థాయితో సంబంధం లేదని నిరూపిస్తోంది ఈ యువ బృందం.



2020... జన జీవనంలో కొవిడ్ మహమ్మారి రేపిన అల్లకల్లోలాన్ని చూసి చలించిపోయారు అనూష అత్రి, భవానీ సింగ్, ఖుషీ సింగ్, వంశికా మెహతా. ఆ నలుగురు అప్పుడే టీనేజీ దాటిన స్నేహితులు. ఢిల్లీలో చదువుకుంటున్నారు. కనీస అవసరాలు తీరక అల్లాడిపోతున్న ప్రజానీకానికి తమ వంతుగా ఏదైనా చెయ్యాలనుకున్నారు. తమ పాకెట్ మనీని పోగేసి... మాస్కులు, శానిటైజర్లు కొని... మురికివాడల ప్రజలకు పంచిపెట్టారు. ఆ తరువాత నిత్యావసరాలను కూడా అందించారు. ఈ క్రమంలో... ఆ ప్రజల అత్యవసరాలను ప్రత్యక్షంగా గమనించి, అర్థం చేసుకున్నారు. సామాజిక సంక్షేమం కోసం ఒక స్వచ్ఛంద సంస్థను స్థాపించి, రిజిస్టర్ చేశారు. అదే 'వారియర్స్ వితవుట్ ఎ కాజ్'. "ఒక మార్పు తేవడానికి మనం దోహద పడడం వెనుక ఎలాంటి కారణం ఉండవలసిన అవసరం లేదనేది మా ఉద్దేశం. తోటివారి కష్టాలకు స్పందించి, వారికి సాయం చేసే సున్నితత్వం సమాజంలో పెరగాలి. ఆ దిశగా చైతన్యాన్ని వ్యాప్తి చెయ్యాలని, దీర్ఘకాలంలో... పేద వర్గాలను వాళ్ళ కాళ్ళమీద వాళ్ళు నిలబడేలా చెయ్యాలని అనుకున్నాం. మురికివాడల్లో మా ప్రయత్నాన్ని ప్రారంభించాం" అని వివరించారు ఆ ఫ్రెండ్స్. కేవలం ఏదో ఒక అంశానికే పరిమితం కాకుండా... వైద్య శిబిరాల ఏర్పాటు, ఎడ్యుకేషన్ వర్క్‌షాపుల నిర్వహణ, శానిటరీ ప్యాడ్స్ ఆహారం, దుస్తులు, స్టేషనరీ, పుస్తకాల్లాంటివాటి పంపిణీతో సహా... విస్తృతమైన కార్యకలాపాలను నిర్వహిస్తున్నారు.

ప్రజల భాగస్వామ్యంతో...

"అవసరాలు తీర్చడం, ఆసరాగా నిలబడడం, విద్యకు, ఉపాధికి సహకారం అందించడం... ఇవీ మా ప్రాధాన్యాలు. అదే సమయంలో మౌలిక సదుపాయాలను, ఉపాధి అవకాశాలను కూడా కల్పిస్తున్నాం. విద్యుత్, పారిశుధ్య సదుపాయాలను అందుబాటులోకి తేవడం కూడా దీనిలో భాగం. మొత్తంగా వారి జీవన నాణ్యతను పెంచడానికి దోహదం చేస్తున్నాం" అని వారు చెబుతున్నారు. మురికివాడల్లో పిల్లలకు పాఠాలు చెప్పండం, ఆర్థిక విషయాలపై అవగాహన కల్పించడంతోపాటు ఢిల్లీలోని సిఆర్ఆర్ఐ మురికివాడలో కుట్లు, అల్లికలు లాంటి విషయాల్లో దాదాపు ముప్ఫై మంది మహిళలకు ఈ ఎన్జీవో శిక్షణనిచ్చి.. ఉత్పత్తులు తయారు చేయిస్తోంది. వాటిని మార్కెట్లలో, ఎగ్జిబిషన్లలో విక్రయించి... ఆ మహిళలకు శాశ్వతమైన ఉపాధి కలిగేలా చర్యలు తీసుకుంది. వీధి వర్తకులకు, చిన్న బండ్ల మీద సరుకులు అమ్ముకొనేవారికి ఎండ తీవ్రత నుంచి ఊరట కలిగించడానికి... కిందటి ఏడాది ఈ ఫ్రెండ్స్ ప్రారంభించిన 'బీట్ ది హీట్' కార్యక్రమానికి మంచి స్పందన వచ్చింది. దాన్ని ఈ ఏడాది కూడా కొనసాగిస్తున్నారు. దీనిలో భాగంగా... పెద్ద గొడుగులు, టోపీలు, శీతల పానీయాలు, నీరు పంపిణీ చేస్తున్నారు. "వివిధ ప్రాంతాల్లో యాభైవేల మందికి వాటిని అందజేశాం. ఈ ఏడాది ఇప్పటికే అయిదు వేలమందికి పైగా ప్రయోజనం పొందారు. మరెంతో మందికి మా సేవలు అందించాల్సి ఉంది. దీనిలో ప్రజలను కూడా భాగస్వాముల్ని చేస్తున్నాం" అని చెబుతున్న 'వారియర్స్' ద్వారా గత మూడేళ్ళలో వివిధ సాయాలు అందుకున్నవారి సంఖ్య నాలుగు లక్షలకి పైనే.

నవ్య | చిత్రజ్యోతి

ఈ పుట్టిన రోజు ఎంతో ప్రత్యేకం



వెండి తెరపై 'సమరసింహ'మైన బాలకృష్ణ విశ్వరూపం చూసి అభిమానులు ఏనాడో తరించి పోయారు. ఆ హోరులో బాక్సాఫీస్ వసూళ్ల పండగ చేసుకుంది. ఆ తాకిడికి రికార్డులు దాసోహం అయ్యాయి.. బాలయ్య చేతిలోని ఆయుధమే కాదు కంటి చూపు, మాట కూడా పదునే... అందుకే ఈ నట 'సింహా'నికి జనం నీరాజనాలు పట్టారు. రాజకీయాల్లోకి అడుగు పెడితే అక్కడ కూడా ఆయన్ని ఘనంగా ఆదరించారు. మూడో సారి కూడా ఆయన్ని శాసన సభ్యుడిగా గెలిపించి హ్యాట్రిక్ వీరునిగా నిలబెట్టారు. ఒక సినీ హీరో ఇలా వరుసగా మూడు సార్లు అసెంబ్లీకి ఎన్నిక కావడం చరిత్రలో ఇదే ప్రథమం. అంతకు ముందు ఎన్టీఆర్‌కు ఇటువంటి రికార్డ్ ఉన్నా ఆయన సినిమాల నుంచి రాజకీయ రంగంలోకి వెళ్లిన తర్వాత ఆ ఘనత సాధించారు. కానీ సినీ రంగంలో ఉంటూనే రాజకీయ రంగంలో కూడా రికార్డులు క్రియేట్ చేసిన ఏకైక హీరో బాలయ్యే. శాసన సభ్యుడిగా హ్యాట్రిక్ విజయం సాధించిన నేపథ్యంలో వస్తున్న పుట్టిన రోజు (జూన్ 10) కావడంతో ఈ రోజు చాలా ప్రత్యేకతను సంతరించుకుంది.

తండ్రి ఎన్టీఆర్ దర్శకత్వంలో 'తాతమ్మ కల' (1974) చిత్రంతో ప్రారంభమైన బాలకృష్ణ చలన చిత్ర యాత్ర ఇంకా నిర్విఘ్నంగా, నిరాటంకంగా కొనసాగుతూనే ఉంది. ఆయనతో నటన ప్రారంభించిన హీరోలు, తర్వాత వచ్చిన వారూ మధ్య మధ్యలో గ్యాప్ తీసుకున్నా బాలయ్య మాత్రం ఆగిపోలేదు, అలసిపోలేదు. ఈ ఐదు దశాబ్దాల నట జీవితంలో భారీ విజయాలే కాదు..కొన్ని అపజయాలు కూడా ఉన్నాయి.. అపజయానికి కుంగిపోలేదు. విజయానికి దగ్గర దారులు వెదుకుతూ రాజీ పడలేదు.

భారతీయ నట వారసుల్లో నందమూరి బాలకృష్ణ ప్రత్యేకత వేరు.. తన సమకాలిక హీరోలు సాంఘిక చిత్రాలకే పరిమితం కాగా పౌరాణిక, జానపద, చారిత్రక, సైన్స్ ఫిక్షన్ చిత్రాల్లో సైతం బాలకృష్ణ నటించి తండ్రి ఎన్టీఆర్‌కు తగ్గ తనయుడిగా పేరు తెచ్చుకున్నారు.



తెలుగు భాష పట్ల బాలకృష్ణకు ఎంతో గౌరవం. స్వచ్ఛమైన ఉచ్చారణతో, తెలుగుతనం ఉట్టిపడే పదాలతో ఆయన డైలాగులు చెప్పే తీరు ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటుంది. అలాగే ఈ నందమూరి అందగాడు ముఖ కవళికల్లో, అనర్గళంగా సాగే మాటల్లో పౌరుషం శివమెత్తి నాట్యం చేస్తుంటుంది. అందుకే బాలయ్య డైలాగులు అంటే ఫ్యాన్స్ లో అంత క్రేజ్.. ఇక ఆయన కత్తి పట్టి రంగంలోకి దిగితే యాక్షన్ పంట పండినట్లే. తనకు ఉన్న ఇమేజ్‌కి భిన్నంగా నిజ జీవితంలో బాలకృష్ణ వ్యవహరిస్తుంటారు. నలుగురిలో మామూలుగా కనిపిస్తే హీరోగా తన ఇమేజ్ దెబ్బ తింటుందేమో అనే అభద్రత భావం బాలయ్యలో బొత్తిగా కనిపించదు. తన కారుని తనే డ్రైవ్ చేసుకుంటూ వెళ్ళడం ఆయనకి ఒక సరదా. అలాగే అందరితో జోవియల్‌గా మాట్లాడుతుంటారు.

క్రమశిక్షణ.. ముక్కుసూటి మనస్తత్వం

బాలకృష్ణ తండ్రిలాగే క్రమశిక్షణకు ప్రాణం ఇస్తారు. అలాగే ఆయన నిర్మోహమాటి. ముక్కుసూటి మనస్తత్వం కలవారు. నాన్చుడు వ్యవహారం ఆయనకి నచ్చదు. ఏ విషయమైనా వెంటనే తేల్చేయాల్సిందే. నటన అనేది ఒక ఉద్యోగంగా భావించకుండా ఓ కళగా ఆరాధించే వ్యక్తి కావడం వల్లే ఐదు దశాబ్దాల నుంచి విరామం లేకుండా పనిచేస్తూ ప్రేక్షకుల్ని అలరిస్తున్నారు.

రామోజీ సేవలు అజరామరం



అక్షర యోధుడు రామోజీరావు స్మృతికి నివాళిగా తెలుగు చలనచిత్ర పరిశ్రమ ఆదివారం సంస్మరణ సభ నిర్వహించింది. తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్, తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి, తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు సినీ ప్రముఖులు పాల్గొని రామోజీరావు సేవలు అజరామరమని కొనియాడారు. నిర్మాత కేఎస్ రామారావు, చదలవాడ శ్రీనివాసరావు, స్రవంతి రవికిషోర్, రచయిత పరుచూరి గోపాలకృష్ణ, విజయేంద్రప్రసాద్, దర్శకుల సంఘం అధ్యక్షుడు వీరశంకర్, టీఎఫ్‌పీసీ అధ్యక్షుడు దామోదర్ ప్రసాద్, సెక్రటరీ ప్రసన్నకుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

Printed and published by **Koganti Venkata Seshagiri Rao**, on behalf of Aamoda Publications Pvt. Ltd., Printed and published at "Aamoda Press", Etcherla Village, , Etcherla Mandal, Srikakulam Dist., A.P., Pin 532410., Tel. No. 08942-281993, Tele./Fax : 08942-281996, Editor : K.Srinivas, RNI No. APTEL/2004/11741, **Managing Director : Vemuri Radha Krishna**, Founder: K.L.N.Prasad.


Happy Birthday
నందమూరి
బాలకృష్ణ గారికి
జన్మదిన శుభాకాంక్షలు
GREEN METRO MOVIES ప్రొడ్యూసర్
బొడ్డు రవిశంకర్‌రావు అధ్యక్షులు
కమ్మవారి సేవా సంఘాల సమాఖ్య తెలంగాణ


నందమూరి వంశాంకురం..
తారకరాముని అంశాంకురం..
నటసింహం.. రాజకీయ రణసింహం..
అన్‌స్టాపబుల్ అన్న మాటకి అసలైన నిదర్శనం..
ఎవర్ గ్రీన్ అన్న పదానికి నిండైన ప్రతిరూపం..
నిక్కచ్చికీ నిజాయితికి నిలువెత్తు నిజరూపం..
కథానాయకుడి నుంచి మహానాయకుడై
ఎదిగిన విశ్వరూపం..
తెలుగు అక్షరానికున్నంత అందం..
తెలుగు భాషకున్నంత దర్పం..
కలబోసి వెలుగుతున్న తెలుగుతేజం..
సినిమారంగంలో ఉండి
తొలి హాట్రిక్ శాసనసభ్యులు...
నందమూరి బాలకృష్ణ గారికి
జన్మదిన శుభాకాంక్షలు..
- WITH BEST WISHES -
KOMMINENI VENKATESWARA RAO
KANAKDURGA ARTS
B. SUDHAKAR NAIDU
KURNOOL
D. RAKESH CHOUDARY
TIRUPATI


ఈ చిత్రం ముగింపు ఎవ్వరికీ చెప్పవద్దు!
NVR CINEMA
PASSION STUDIOS
ROUTE
think
నా పేరు "మహారాజ"
నేను సెలూన్ షాపు నడుపుతున్నాను
నా "లక్ష్మి" పోయిందని పోలీస్ కేసు పెట్టాను
ఎవరా "లక్ష్మి" తెలుసుకోవాలంటే
తప్పక చూడండి!
విజయ్ సేతుపతి ప్రతిష్ఠాత్మక 50వ చిత్రం
మహారాజ
NITHILAN SAMINATHAN
IN TELUGU & TAMIL
NETFLIX
IN THEATRES
JUNE 14TH
ANDHRA PRADESH & TELANGANA RELEASE BY: NVR CINEMA - 79895 67742, 99669 63111


SITHARA ENTERTAINMENTS
SRIKARA STUDIOS PRESENTS
FORTUNE FOUR CINEMAS
TEAM
NBK 109
ముచ్చటగా మూడోసారి అత్యంత భారీ మెజారిటీతో
అఖండ విజయం సాధించిన
మా నందమూరి బాలకృష్ణ గారికిశుభాకాంక్షలు
SMOKING IS INJURIOUS TO HEALTH